అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

అన్ని నొప్పులకు అమృతాంజనము -60- సంవత్సరముల సేవచే పరిఢవిల్లుచున్నది!

THE ANDHRA PATRIKA - MADRAS సంపుటం 42. సంచిక 133 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 13-8-1955 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

బ్రిటన్, ఫ్రాన్సులు పెట్టిన ఒరవడినే పోర్చుగల్ అనుసరించాలి

పుదుచ్చేరి శాసనసభ ప్రథమ సమావేశంలో చీఫ్ కమిషనర్ అభిభాషణ

చట్టరీత్యా ఫ్రెంచి భూభాగాల అప్పగింతకు ఒప్పందం ముసాయిదా సిద్ధం

పుదుచ్చేరి, ఆగస్టు 12: భారతదేశంలో కొత్తదయిన పుదుచ్చేరి రాష్ట్రశాసనసభ ప్రథమ సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది. చీఫ్‌కమిషనర్ కేవల్‌సింగ్ సమావేశాన్ని ప్రారంభిస్తూ, భారతదేశానికి పుదుచ్చేరి అప్పగింత చట్టబద్ధంగా జరిగితే రాష్ట్రం ఇంకా స్వేచ్ఛగా, ఇంకా శక్తివంతంగా పనిచేసి అభివృద్ధి కాగలదని అన్నారు.

చట్టరీత్యా అప్పగింత పెడుతూ చేసుకునే ఒప్పందపు ముసాయిదాను భారతప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వానికి పంపించిందని ఆయన వెల్లడించారు.

ఆచరణ రీత్యా అప్పగింత 9 నెలల కిందటే జరిగిపోయింది. వయోజన వోటింగు మీద ఎన్నికలు జరిగి శాసనసభ ఏర్పడ్డది.

"ఫ్రాన్స్, భారతదేశాల మధ్య ఏర్పడ్డ స్నేహానికి ఎప్పుడూ చిహ్నప్రాయంగా పుదుచ్చేరి రాష్ట్రం ఉంటుంది. పోర్చుగీస్ అధికారులు కూడా బ్రిటన్, ఫ్రాన్సుల మంచి బరవడిని అనుసరించి త్వరలోనే గోవా నుంచి వెళ్లిపోగలరని ఆశిస్తున్నాను" అని కేవల్‌సింగ్ అన్నారు.

"ఫ్రెంచి బలసల విమోచనోద్యమంలో గమనించతగిన అంశాలు రెండు. సద్భావం, అహింస అనే సూత్రాలను ప్రజలు దృఢంగా అనుసరించటం మొదటిది. సంప్రదించటం మొదటిది. సంప్రదించటం మినహా, మరేవిధంగానూ ఈ వ్యవహారంలో భారతప్రభుత్వం జోక్యం కలిగించుకోకుండా ఉండటమన్నది రెండో అంశం.

పుదుచ్చేరి రాష్ట్రాన్ని భారతదేశంలో ఫ్రెంచి సంస్కృతీ పీఠంగా కాపాడుతామని భారతప్రభుత్వం మాట ఇచ్చింది. పుదుచ్చేరి విద్యాపీఠాలు పరిసర దేశాలనుంచి కూడా విద్యార్థులను ఆహ్వానించే వీలుఉన్నది. ఫ్రెంచిభాష, నాగరికతలు తెలిసిన పుదుచ్చేరి ప్రజలు మిగిలిన భారతీయులకన్న ఎక్కువ అవకాశాలు కలిగి ఉన్నారు.

పుదుచ్చేరి అభివృద్ధి

పుదుచ్చేరి అభివృద్ధికి 8 కోట్ల రూపాయల ఖర్చుతో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక రాష్ట్ర శాసనసభకు ఈ సమావేశంలో సమర్పించబడుతుంది. దీనిని దరిమిలా కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ ఆమోదిస్తే, పుదుచ్చేరి ఆర్థిక సమస్యలను పరిశీలించి, వాణిజ్యాన్ని పునరుద్ధరించేందుకూ, పరిశ్రమలు నెలకొల్పటానికీ, ఆర్థికాభివృద్ధికీ మార్గాలు సూచించేందుకుగాను ఢిల్లీలో వివిధ ప్రభుత్వశాఖల ప్రతినిధులతో ఒక సంఘం ఏర్పాటయింది.

ఈ ప్రణాళికలో 45 లక్షలు గ్రామాభివృద్ధికి ప్రత్యేకించబడ్డది." అని ఆయన వివరించారు.

చేనేత అభివృద్ధి, ఆస్పత్రులు మొదలైన కార్యక్రమాలను ఆయన వివరించారు.

పాలక సంఘం

పుదుచ్చేరి, ఆగస్టు 11: పుదుచ్చేరి కమిషనరు కేవల్ సింగు ఈ వేళ శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకుడు పక్కిరిసామిపిళ్లను పుదుచ్చేరి పాలక సంఘానికి 6 గురి పేరులు సూచించవలసిందని కోరారు.

రేపు ఉదయానికి ఈ ఆరు పేరులు సూచింపగలమని పక్కిరిసామి పిళ్లై అన్నారు.

అగ్రరాజ్య వైదేశిక మంత్రులు

అక్టోబరు 27 న జెనీవాలో సమావేశం

లండన్, ఆగస్టు 11: జెనీవాలో గతవేసలో జరిగిన అగ్రనాయకుల సమావేశంలో నిర్ణయించుకున్న శాంతిపథకాలనుగురించి, నాలుగు రాజ్యాల విదేశాంగ మంత్రులు అక్టోబరు 27 న జెనీవాలో సమావేశమై చర్చిస్తారని మాస్కో, లండన్, వాషింగ్టన్, పారిస్, నగరాలనుంచి చేరు ఒకేసారి ప్రకటన జరిగింది. ఈ నలుగురికీ ఒకే సెక్రటేరియట్ ఉంటుంది. జర్మనీ ఏకీకరణ, ఐరోపాభద్రత, వాణిజ్యసంబంధాల అభివృద్ధిగురించి చర్చిస్తారు.

అమెరికన్ విమానం [illegible] మరణం

[illegible] ఆగస్టు 11: పైలటులను [illegible] అమెరికా విమానం [illegible] కోల్పోవడం వల్ల 67 గురు [illegible] తెలుస్తున్నది. ఈ ప్రమాదం [illegible] ఫిలిప్పీన్సులో జరిగింది. [illegible] విమానశాఖాధికారులు [illegible] ఒక ప్రకటన చేస్తూ, మొదట [illegible] వార్తలను బట్టి మాత్రమే మరణించినవారి [illegible] జరిగిందని [illegible]

విధిబలీయం; పోర్చుగల్ దాన్ని తప్పించుకోలేదు'

గోవా సత్యాగ్రహోద్యమంపట్ల ప్రపంచ ప్రజల సానుభూతి

టోక్యో, ఆగస్టు 11: ఇక్కడ సమావేశమవుతున్న ప్రపంచ మత మహాసభ ఒకటి నేడిక్కడ గోవా, మొరాక్కో, అల్జీరియా స్వాతంత్ర్యోద్యమాలపట్ల తన సానుభూతిని వెల్లడిస్తూ తీర్మానించింది.

భారత ప్రతినిధి శ్రీమతి ఇలాపాల్ చౌధరీ, కె. సి. సిన్హాగార్లు పాల్గొన్నారు. సిన్హాగారు బలప్రయోగం అంతరించాలనీ, గోవా, మొరాక్కో, అల్జీరియా స్వాతంత్ర్యోద్యమాలను సమర్థించాలనీ ప్రతిపాదించిన తీర్మానం ఈ సభలో ఆమోదించబడ్డది.

బ్రిటిష్ పత్రిక విమర్శ

రోజులు వెళ్లిపోయిన బలప్రయోగాన్ని గోవాలో పట్టుకుని వేళ్లాడుతున్న పోర్చుగల్ విధి లిఖితాన్ని కనలేకుండా ఉన్నదని బ్రిటిష్ సోషలిస్టు వారపత్రిక న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్ నేడు విమర్శించింది.

"1947 లో బ్రిటన్‌తోపాటుగా ఫ్రాన్స్, పోర్చుగల్‌లు కూడా నిష్క్రమించగలవని అంతా అనుకున్నారు. ఈ రోజులు అసలు ఆ దేశంలో ఇంతకాలం నిలవగలగటానికి కారణం బ్రిటన్ కూడ అక్కడ ఉంటుడమే. ఆగస్టు 1! వస్తుంది, పోతున్నవి కాని పోర్చుగల్ మాత్రం కదలటంలేదు. దానివల్ల దౌర్జన్యకాండలు పెరుగుతున్నవి. [illegible] శాంతి విధానాన్ని అనుసరిస్తున్నారు కనుక ఇంతవరకూ దౌర్జన్యం ప్రారంభం కాలేదు. దౌర్జన్యాన్ని ప్రజలు ప్రారంభిస్తే, పోర్చుగల్ దమన నీతిని ప్రయోగించటం తప్పదు, దీని ఫలితంగా చివరకు, పోర్చుగల్ తప్పనిసరిగా గోవానుంచినిష్క్రమించవలసివస్తుంది. ఇప్పుడే తానుసద్భావంతో, గౌరవంగా తప్పుకొనే అవకాశం ఉన్నది. అవకాశం ఇస్తే గోవాప్రజల్లో మూడింటరెండు వంతులు భారతదేశంలో చేరందుకే వోటుచేస్తారన్నది సందేహంలేని అంశం" అని ఆ పత్రిక వివరించింది.

భారతదేశం ఎన్నడూ యుద్ధానికి దిగదు

"గోవా విమోచనకు ఎన్నో సంవత్సరాలు పట్టినా, భారతదేశం పోర్చుగల్ మీదికి యుద్ధానికి దిగదు. స్వాతంత్ర్యోద్యమంపట్ల భారత ప్రభుత్వం

4 వ పేజీ చూడుడు

లిబియాలోని ఫ్రెంచి సేనల తరలింపు

ఉభయరాజ్యాల ఒప్పందం

ట్రిపోలీ, ఆగస్టు 11: నేడు లిబియా ఫ్రాంసు దేశాలమధ్య స్నేహపూర్వకమైన ఒడంబడిక జరిగిందని తెలుస్తున్నది. ఈ ఒడంబడిక ప్రకారం ఫ్రాన్సు ప్రభుత్వం లిబియానించి తన సైన్యాలు తరలించడానికి అంగీకరించింది.

7 నూసాలపాటు రాయబారాలు జరిగిన పిమ్మట ఈ ఒడంబడిక జరిగింది. దీనివల్ల ఫ్రాంసు 12 నెలల కాలంలో లిబియాలోఉన్న తన సైన్యాలన్నీ తరలించి వేయగలదట. ఇంతేగాక లిబియాలోఉన్న కొన్ని విమానాశ్రయాలు కూడా ఫ్రాన్సు లిబియాకు అప్పగించి వెయ్యగలదని తెలుస్తున్నది.



మాస్కోలోని విదేశ రాయబారులను కలుసుకొని ఇష్టాగోష్ఠి కాలక్షేపం చేసే నిమిత్తం సోవియట్‌రష్యా మంత్రిమండలి అధ్యక్షుడు బుల్గానిన్ ఈనెల 7 వ తేదీన విందు ఏర్పాటుచేశారు. రష్యాలోని భారత రాయబారి శ్రీ కె. సి. ఎస్. మీనన్ ఆ విందుకు వెళ్లగా బుల్గానిన్ ఆయనకు స్వాగతమిచ్చారు.

గోవాలో భారీ సత్యాగ్రహానికి సన్నాహాలు

సరిహద్దులలో విరివిగా వైద్య, వసతి సౌకర్యాలు

గోవా సరిహద్దులు, ఆగస్టు 11: ఆగస్టు 15 న భారత స్వాతంత్ర్యోత్సవంనాడు, గోవాలో భారీఎత్తు సత్యాగ్రహం జరపటానికి సన్నాహాలు సర్వమూ సిద్ధమని ఈ సన్నాహాలు చూసేందుకు ఏర్పడిన సర్వపక్ష గోవా విమోచనసంఘం-బెల్గాం శాఖ నేడు ప్రకటించింది. సరిహద్దుల చుట్టూ వైద్య సహాయకేంద్రాలు, సత్యాగ్రహులకు భోజనం, వసతి సౌకర్యాలు ఏర్పాటయినవి. ఆగస్టు 15 తరవాతకూడా మూడు నాలుగురోజులపాటు సాగే ఈ భారీ ఉద్యమం సందర్భంలో కనీసం 34 వేలమందికి భోజనాల ఏర్పాటు జరుగుతున్నదనికూడా నిర్వాహకులు వెల్లడించారు.

సత్యాగ్రహులు 3 వేల మందిలో చాలామంది బెల్గాంలో ఉన్న ప్రధాన శిబిరానికి వచ్చి, అక్కడినుంచి 180 మైళ్లి సరిహద్దుల్లో గోవా నేషనల్ కాంగ్రెసు ఏర్పాటు చేసిన 7 శిబిరాల్లోకి సర్దుకుంటారు. ఈ శిబిరాలనుంచి సరిహద్దులు దాటి గోవాలో ప్రవేశిస్తారు.

విమోచన సంఘ సభ్యుడు డాక్టరు యాల్గీ ఈ సన్నాహాలను గురించి ఈ విధంగా వివరించారు:

"సత్యాగ్రహులకు వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటయినవి. వారికి రవాణా సౌకర్యాలు, వైద్యసౌకర్యాలు కూడా తగినంత ఏర్పాటు చేయబడినవి. ఇందులో చాలా చిక్కులు వచ్చినవి కాని, ఒకప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుందనుకున్న వైద్యవసతి సౌకర్యాలు కూడా ఇప్పుడు తృప్తికరంగా ఏర్పాటు చేయబడ్డవి. దాదాపు 500 సత్యాగ్రహుల వరకూ చికిత్స చేయవలసి వుంటుందనీ, చాలామందికి ప్రథమ చికిత్స చేయవలసి వుంటుందనీ, అన్న అంచనాతో వైద్యసహాయ కార్యక్రమం ఏర్పాటు చేశాము. దానికి 20 వేల రూపాయలు ఖర్చు అవుతుంది.

కేంద్రవైద్యులతోసహా మొత్తం 30 మంది వైద్యులు ఒకటిరెండురోజుల్లో ఈ వైద్యశిబిరాల్లో ప్రవేశిస్తారు. సావంత్‌వాడీలో డా॥ జి. హనాంక్షే అధ్వర్యాన, 7 గురు వైద్యులతో ప్రధాన వైద్యకేంద్రంఏర్పాటవుతుంది. ఇందులో తుపాకిదెబ్బలుతిన్న వాళ్లకు కూడా చికిత్సజరుగుతుంది. సావంత్‌వాడీ, బెల్గాంప్రాంత సరిహద్దుల్లో ఇంకా 6 శిబిరాలుఉండగలవు. వాటిలో నలుగురేసి వైద్యులుఉంటారు. నాగపూర్‌నుంచి డా॥ ద్వివేదీ నాయకత్వాన ఒక వైద్యదళం అరోండాలో శిబిరం నడుపుతుంది. దోడామార్గ్‌నుంచి బందాకు రోగులు సరిగాలేనందువల్ల, దోడామార్గ్‌లోనే చికిత్సచేసే ఏర్పాట్లు జరుగుతున్నవి.

రవాణాసౌకర్యాలు

సత్యాగ్రహులరవాణాలకోసం బెల్గాంబస్సు యజమానులు 80 ట్రక్కులను అప్పగించారు. కొందరు పెట్రోలు ఖర్చునుకూడా పెట్టుకు సేందుకు అంగీకరించారు. బెల్గాంలో ఆగేసత్యాగ్రహులు 1500 మందికి భోజనం పెట్టేందుకుకూడా బస్సుయజమానులు అంగీకరించారు."

భోజనసౌకర్యాలు

భోజనవసతి సౌకర్యాల ఏర్పాట్లను

5 వ పేజీ చూడుడు

ఒంగోలులో భూకంపం

3 సెకండ్లసేపు

ఒంగోలు, ఆగస్టు 8: ఇక్కడ నిన్నమధ్యాహ్నం 1.44 గంటలకు మూడు సెకండ్లసేపు భూమి కంపించింది. భయంతో ప్రజలు ఇళ్లలోనుంచి బయటకువచ్చారు. నష్టం ఏమీ జరుగలేదు.

పాక్, భారతదేశ వ్యవహారాలు

కాశ్మీర్ సమస్య పరిష్కారంపై ఆధారపడివున్నవని కొత్తప్రధాని ప్రకటన

కరాచీ, ఆగస్టు 12: "పాకిస్తాను, భారతదేశము ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, రాజకీయంగా స్థిమితపడడానికి ఈ రెండు దేశాలు పరస్పరం సహకరించుకొనక తప్పదు. కాశ్మీరు సమస్య ఎంత త్వరగా పరిష్కారమైతే భారత-పాకిస్తాన్ సంబంధాలు అంత త్వరగా కుదటబడి, రెండుదేశాల మధ్య సుస్థిరమైన మైత్రి ఏర్పడుతుంది" అని పాకిస్తాన్ కొత్త ప్రధానమంత్రి చౌదరీ మహమ్మద్ అలీ అన్నారు.

వీరు నిన్ననే మంత్రివర్గాన్ని ఏర్పరచుకున్నారు. ఫజులుల్‌హక్ ఐక్యసంఘటనతో చేరి ఏర్పరచిన ఈమంత్రివర్గంలో 11 మంది మంత్రులున్నారు. అవామీలీగ్‌వారు తమ వైఖరిని మార్చుకొనేపక్షంలో వారికి తగిన ప్రాతినిధ్యం యిస్తామని ప్రధానమంత్రి చౌదరీ మహమ్మద్ అలీ స్పష్టంచేశారు.

ప్రమాణం చేసి ప్రధాన మంత్రి పదవిని స్వీకరించగానే చౌదరీ మహమ్మద్ అలీ పాకిస్తాన్ రేడియోద్వారా దేశీయులకు తమ ప్రభుత్వ విధానాలను స్థూలంగా వివరించారు. పాకిస్తాన్‌ను ఎదుర్కొంటున్న అత్యవసర సమస్య కాశ్మీరు అనీ, ఈ సమస్య సత్వర పరిష్కారం ప్రపంచానికి, భారతీ పాకిస్తాన్ దేశాలకూ చాలా ముఖ్యమనీ చెప్పారు. "కాశ్మీరులో సలక్షేత్రులు మంది వున్నారు. స్వయం నిర్ణయాధికారాన్ని వినియోగించుకునే అవకాశాన్ని వారికి లభింపకుండా చేయరాదు. ఈ సమస్య ఎంతశీఘ్రంగా పరిష్కారమైతే పాకిస్తాన్ - భారతదేశాల మధ్య అంత శీఘ్రంగా, సుస్థిరమైన ప్రాతిపదికపై స్నేహసంబంధాలు ఏర్పడగలవు" అని చౌదరీ మహమ్మద్ అలీ అన్నారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: అంతర్జాతీయ రంగంలో శాంతిని నెలకొల్పడమే పాకిస్తాన్ విధానం. ఇక ముందుకూడా ఆ విధానాన్నే అనుసరిస్తుంది పాకిస్తాన్. దేశీయ సమస్యలలో ముఖ్యమైంది రాజ్యాంగ రచన. వీలైనంత తక్కువ కాలవ్యవధానంతో రాజ్యాంగాన్ని తయారు చేయవలసి వుంది. సార్వత్రికమైనంత త్వరలో ఎన్నికలు జరగడానికి వీలుగా నూతన రాజ్యాంగాన్ని రూపొందించాలి. ఈ రాజ్యాంగం పాకిస్తాన్ అభివృద్ధిని, సిరిసంపదల్ని, నిజాయితీని సాధించి నిలపగలగాలి. ఆర్థికంగానూ, సాంఘికంగానూ ఎంతో అభివృద్ధిని, అభ్యుదయాన్నీ సాధించాం. అయితే సాధింపవలసింది ఇంతకంటే చాలా ఎక్కువగానే వుంది. తూర్పు బెంగాల్‌ను చాలాకాలం నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధవహించాలి. ఇటీవల వరదలవల్ల భీతత్సపరిస్థితి ఏర్పడింది. వరదబాధితుల సహాయానికి పాతికలక్షలు మంజూరుచేశాం. వీలైనంత శీఘ్రంగా అవకాశం కల్పించుకొని వరదదెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటిస్తాను. ప్రజలుఅందరూ ఏకమై ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

"ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి జాతీయప్రభుత్వం చాలా అవసరం. అవామీలీగ్‌వారు ప్రభుత్వంలో చేరకపోవడం చాలావిచారకరం. ముమ్మందు వారు కూడా మంత్రివర్గంలో చేరగలరని ఆశిస్తున్నాను. ఇప్పటికు వారు చేరకపోయినా, అవామీలీగు సభ్యులు, వారి నాయకుడు సురవర్దీ ప్రభుత్వంతో సహకరింపగలరనే నా నమ్మకం."

మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థలో పర్షియాను చేర్చడానికి యత్నం

టర్కీ అధ్యక్షుని ప్రయాణ అంతర్యం

టెహరాన్, ఆగస్టు 11: టర్కీ అధ్యక్షుడు సెలాల్ బయార్ త్వరలో ఇక్కడకు రావడంలోగల ఉద్దేశ్యం ఇరాన్‌నుకూడ మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థలోకి లాగడమేనని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

బ్రిటన్‌తో నూనె తగాదా తీరింది. దేశ రాజకీయాలలో 'షా' బలవంతుడైనాడు. ఇహ ఏ అడ్డంకులు లేవు గనుక, ఆ వ్యవస్థలో చేరమని బయార్ కోరవచ్చు. పైగా అసలు పాకిస్తాన్‌తో ఇరాన్‌ద్వారా ఘర్షణాత్మక సంబంధాలుండటం అవసరమని అమెరికన్, టర్కిష్ సైనికాధికారులు భావిస్తున్నారు.

బయార్ వచ్చిన వెళ్లినతరువాత టర్కీ, ఇరాక్, పాకిస్తాన్, ఇరాన్, వీలయితే ఆఫ్ఘనిస్తాన్ ప్రధాన మంత్రుల సమావేశం ఒకటి జరగవచ్చని తటస్థ రాజకీయజ్ఞులు భావిస్తున్నారు.

అయితే, సోవియట్ సందర్శించడానికి 'షా' అంగీకరించినందున, ఇరాన్ విదేశాంగమంత్రిఅబ్దుల్లాఅంతాజంయూరప్ అమెరికాల పర్యటన ఇరాక్ ముగించుకుని రానందున, 'షా' తన నిర్ణయం ఏమీ ఇప్పుడు ప్రకటించడని ఇరాన్ రాజకీయవేత్తలు భావిస్తున్నారు.

ప్రపంచ పరిస్థితిపై అంతాజం నివేదిక సమర్పించాక దానిపై 'షా' నిర్ణయం ఆధారపడగలదని ఖచ్చితంగా చెప్పవచ్చు.

బ్రిటిష్ బొగ్గు ఎగుమతి నిలుపుదల

లండన్, ఆగస్టు 11: డెన్మార్క్ దేశానికి, ఐర్లండుకూ తప్ప మిగిలిన దేశాలన్నిటికీ బొగ్గు ఎగుమతులు నిలిపివెయ్యబడగలవని బ్రిటిషుప్రభుత్వం నేడు ప్రకటించింది. ప్రపంచార్థికవేత్త లీదిఈవిధంగా జరగగలదని ముందే ఊహించారు. గత యుద్ధానంతరం నించీ బ్రిటన్‌నించి బొగ్గుల ఎగుమతులు తగ్గిపోయాయి. ఇటీవల బ్రిటనులోకి బొగ్గు దిగుమతులు క్రమంగా ఎక్కువైనాయి.

మంత్రుల ప్రమాణ స్వీకారం

పాకిస్తాన్ నూత్న మంత్రివర్గం నిన్న ప్రమాణ స్వీకారం చేసింది. మంత్రివర్గంలో మంత్రిమండలి సభ్యత్వహోదా గలవారు 9 మంది, ఇతర మంత్రులు ఇద్దరు వున్నారు. 11 మందిలోనూ అయిదుగురు ముస్లింలీగుకు చెందినవారు. అయిదుగురు ఐక్యసంఘటనకు చెందినవారు. డాక్టర్ ఖాన్ సాహెబ్ ముస్లింలీగు పార్లమెంటరీ పార్టీలో సహసభ్యుడుగా వుంటున్నారు. నిన్న ప్రమాణం చేసి పదవీ స్వీకారం చేసిన పదకొండు మంది మంత్రులు: ముస్లింలీగ్: చౌదరీ మహమ్మద్ అలీ, (ప్రధానమంత్రి) డా॥ ఖాన్ సాహెబ్, హబీబ్ ఇబ్రహీం రహీతుల్లా, సయ్యద్ అబీద్ హుసేన్, పీర్ అలీ మహమ్మద్ రషీద్, సర్దార్ అమీర్ అజంఖాన్. ఐక్యసంఘటన: ఎ. కె. ఫజ్లుల్ హక్, కామినీ కుమార్ దత్తా (అభ్యుదయ పక్షం) లుటుఫుర్ రహమాన్‌ఖాన్, అబ్దుర్ లతీఫ్ బిస్వాస్, మహమ్మద్ నూరుల్-హక్. పరిపాలనా శాఖల కేటాయింపు ఇవాళ జరుగుతుంది.

అంతర్రాష్ట్రీయ అమ్మకంపన్ను వదలుకోవ రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, ఆగస్టు 12: కేంద్రప్రభుత్వ నూతన ప్రకారం,- యిష్టంలేకపోయినా- ఆంధ్రప్రభుత్వం అంతర్రాష్ట్రీయ అమ్మకంపన్ను వదులుకోనడానికి అంగీకరించింది అని ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు యివాళ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఈపన్ను రద్దుచేయడం మూలంగా ఆంధ్రరాష్ట్రానికి సాలీనా రు 35 లక్షలు నష్టం వస్తుంది.

నీటిపారుదలల పరిశోధన కేంద్రం

కర్నూలులో యేర్పాటు చేయాలని సంకల్పం

కర్నూలు, ఆగస్ట్ 12: మూడు లక్షల రూపాయల ఖర్చుతో కర్నూలులో, నీటిపారుదలల పరిశోధన కేంద్రం యేర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. భవనానికే రు 60 వేలు అవుతుందనిఅంచనా.

శాంతికాల ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించే విషయమై జెనీవాలో ఈనెల 8 వ తేదీన డాక్టరు హెచ్. జె. భాభా అధ్యక్షతన అంతర్జాతీయ సభ ప్రారంభమైంది. అంతకుముందు బొంబాయిలోని తారాపరిశోధనా కేంద్రంలో భారతదేశంలో నిర్మించదలచిన "స్విమ్మింగ్ పూల్ రియాక్టరు" యంత్రాల నమూనా గురించి తోటి శాస్త్రవేత్తలతో డాక్టరు భాభా చర్చించారు. ఈ చిత్రంలో నమూనావద్ద నుంచున్న వ్యక్తి డాక్టరు భాభా. భారత అణుశక్తి సంఘానికి ఆయన అధ్యక్షుడు.

ప్రకటన

కృష్ణా జిల్లా బోర్డులోని బోర్డు ఎలిమెంటరీ ఉర్దూ స్కూళ్లలో రు. 30-1-45/30 మామూలు టి.ఏ.తో నియమించుటకు ఈ క్రింద నుండి గ్రేడ్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

స్పెషల్ ఆఫీసరు,
కృష్ణా జిల్లా బోర్డు, చిలకలూరిపేట.

కావలెను:- బాపట్ల ఎస్. ఎ. హైస్కూలుకు ఒక ఆసుధీవంగల 1వ గ్రేడు తెలుగు పండితుడు కావలెను. గవర్నమెంటు జీతం స్కేలు. జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్, గుంటూరు దక్షిణం, బాపట్ల, వారికి ఒక కాపీతో కరెస్పాండెంటుకు దరఖాస్తుచేయండి.

అప్పులు: హుండీలువిరాదు. రు. 100/- వరకూ అత్యవసర అప్పులు. మరుతులకు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.
Dept. (E) Mercantile Co., of Rajasthan, Jaipur.

కొండెరు నోటీసు

సీలువేసిన కొండెర్లు ఈ దిగువ నుదహరించిన పనికి గోదావరి ఈస్టరన్ డివిజను ఎగ్జిక్యూటివు ఇంజనీరు వారిచే ధవళేశ్వరము లోని వారి ఆఫీసులో 9-9-55 తేదీన సాయంత్రము 3 గంటల వరకు తీసికొనబడును.

పని పేరు:-తూర్పుగోదావరి జిల్లా, కాకినాడలో నిర్మింపబడుచున్న సాంకేతిక కళాశాలలోని పరిశోధనాలయము ఒకటవ అంతస్తుతో సహా నిర్మించుటకు.

వివరములు 25-8-55 తేదీ నుండి గోదావరి ఈస్టరన్ డివిజను ఆఫీసునుండి పొందవచ్చును.

కంట్రాక్టు:-కె. 2.

ధరావతు:-3,200 రూపాయలు.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
ధవళేశ్వరం సర్కిలు.

పారిశ్రామిక వాణిజ్యశాఖ (ఆంధ్ర)

మద్రాసు స్టేట్ పరిశ్రమల సహాయ చట్టము 1922 (ఆక్టు V ఆఫ్ 1923) క్రింద ది వాసంత్ సోప్ వర్క్స్ లిమిటెడ్, విజయవాడ, వారు తమ అప్పులు తీర్చుకోటానికి, వర్కింగ్ కాపిటల్ కూడ తమ కంపెనీకున్న అదనపు మెషినరీలో సహా ఇది వరకే తనఖా పెట్టిన ఆస్తులను ఋణమునకు తాకట్టుగా పెట్టుచూ, ప్రభుత్వము వారినుండి రు. 1,75,000 (ఒక లక్ష డెబ్బైఅయిదు వేల రూపాయలు) ఋణములు కోరియున్నారని యిందు మూలకముగా నోటీసు యివ్వడమైనది.

సదరు ఋణమును మంజూరు చేయుటలో యెవరికి గాని యెట్టి ఆక్షేపణలు వున్న యెడల డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు (ఆంధ్ర) 20, కోర్టు రోడ్డు, మద్రాసు-4, వారికి ఆక్షేపణలు తెలుపుటకు హాజరు కావలెనని నోటీసు పంపుతూ, సదరు నోటీసు వెంట తమ ఆక్షేపణ అంశముల పూర్వాంశమును కూడా జత పరుస్తూ డైరెక్టరు వారికి యీ నోటీసు ప్రకటించిన బదిన 30 రోజుల లోగా చేరగలట్లు పంపవలెను. దాఖలైన ఆక్షేపణలు వున్న యెడల, విచారణ తేదీ తెలియపరుస్తూ, డైరెక్టరు వారి ఆఫీసులో విచారణ జరుపబడును.

డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు.

ఆర్థ్ర హిందూమత, ధర్మాదాయ సంస్థల (పరిపాలన) శాఖ

కమీషనరు ఆఫీసు, గుంటూరు.

నోటీసు మెమో నెం. 17100/E4-7 JDL 6-8-55.

1955 మద్రాసు హిందూ మత, ధర్మాదాయ సంస్థల చట్టము 85 (1) సెక్షను మరతంక్రింద నోటీసు.

కర్నూలుజిల్లా, కర్నూలుతాలూకా కర్నూలుపేటలోని శ్రీ వీరభద్రస్వామి దేవాలయధర్మకర్తచే, పై దేవాలయంకు చెందు, కల్లూరుగ్రామంలో ఉన్న 8 ఎకరాల 28 సెంట్లభూమిని, దిన్నెదేవరపాడుగ్రామంలోని ఎస్. నెం. 66 లో పడమట భాగం 6 ఎకరాల భూమికి కరటా మంజూరు కోరుతూ దరఖాస్తు చేయబడింది. దిన్నె దేవరపాడు వాస్తవ్యులు శ్రీ పి. వి. రంగారెడ్డికి చెందిన ఈ భూముల వివరాలు మరింత వివరంగా షెడ్యూల్సు 'A' మరియు 'B'లో ఇవ్వబడ్డవి. ఇందుతో సంబంధం ఉన్న వ్యక్తులు, ఆక్షేపణలు, మరియు సూచనలు ఏమైనా ఉన్నయెడల లిఖిత పూర్వకంగా ఆంధ్ర హిందూ మత, ధర్మాదాయ సంస్థల కమీషనరు ఆఫీసు, గుంటూరు, కు 5-9-55 తేదీ నాటికి, లేదా ఆ తేదీలోగా పంపాలని తెలియజేయడమైనది.

'A' షెడ్యూల్ భూములు

గ్రామంపేరు: కల్లూరు; టి. డి. నెం-3710; ఎస్. నెం-56/9-2; విస్తీర్ణం-ఎ 8-28 సెంట్లు; శిస్తు రు. 2-7-0; భూమిస్వభావం - దేవదాయం భూమి. తూర్పు-గుత్తిరోడ్డు, పశ్చిమం - రైల్వేలైను, ఉత్తరం-బిర్లా కంపెనీ దక్షిణం: రైల్వే గేటు - సరిహద్దులు.

'B' షెడ్యూల్ భూములు

దిన్నెదేవరపాడు - S. No. 66. విస్తీర్ణం-యు 11-65 సెంట్లలో 6 ఎకరాలు, (పడమటిభాగం), శిస్తు - రు. 23-8-0 సరిహద్దులు"-ఉత్తరం - పెరుగు రోసిరెడ్డి, మరియు రంగారెడ్డి, దక్షిణం-పి. హనుమంతిరెడ్డి, తూర్పు - అదే సర్వేనంబరులోని భూమి, పశ్చిమం - సంస్థాన భూమి, మరియు జగన్నాథస్వామి ఈనాం.

కవిమానసు.

రాష్ట్ర వార్తలు

వెంకటరెడ్డిపల్లె

ఇసుగొండి తాలూకాకు చెందిన యీ గ్రామంలో రేపు తేదీన నవజవాన్ కిసాన్ క్లబ్బు యేర్పాటు చేయబడింది. ఆంధ్ర రాష్ట్ర నవజవాన్ క్లబ్బు వ్యవహర్త వి. కె. నటరాజన్ గారు ప్రారంభోత్సవం జరిపారు.

చల్లపల్లి

రొద్దం జాతీయ విస్తరణ బ్లాకులో చేరిన యీ గ్రామంలో, రేపు తేదీన నవజవాన్ కిసాన్ క్లబ్బు యేర్పాటు చేయబడింది. ఆంధ్రరాష్ట్ర నవజవాన్ కిసాన్ క్లబ్బు వ్యవహర్త వి. కె. నటరాజన్ గారు ప్రారంభోత్సవం జరిపారు.

రాజమండ్రి

ఈ పట్టణంలోని ఆర్యాపురంలో ప్రజాపార్టీ అభిమానులు ఈ నెల 6 వ తేదీన సమావేశమై ఆర్యాపురం ప్రజాపార్టీని ఏర్పాటు చేశారు. భక్తిన అచ్యుత రామయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ మీసాల సత్యం ఉపాధ్యక్షులుగా శ్రీ యినుంది శ్రీరాములు ప్రధాన కార్యదర్శిగా, జోగా బుచి రాజుగారు కోశాధికారిగా, అలమంద అప్పలాచారి, పారిపల్లి పైడిరాజు, మాలిరెడ్డి అక్కయ్య, మహంతి చిన్నారావు, రాపర్తి అప్పారావు, దమ్ము పోతురాజు గారలు కార్యవర్గసభ్యులుగా కార్యవర్గం ఏర్పాటయింది.

విజయవాడ

విజయవాడ పౌరోద్యానాధర్ల సంఘ సభ్యులు శ్రీ వంకటేశ్వరరావుగారి అకాలమరణానికి సంతాపం వెలిబుచ్చుతూ, అధ్యక్షులు శ్రీ డి. గరటయ్యగారి అధ్యక్షతన ఆ సంఘం తీర్మానం చేశారు.

తణుకు

బాలల ఉపయోగార్థం తణుకులోని నన్నయపీఠంలో నరసాపురం సబ్‌కలెక్టరు బి. ఎస్. జయసింహంగారు రేడియోకు ప్రారంభోత్సవం చేశారు. శాసనసభ్యుడు ముళ్లపూడి వారిశ్చంద్ర ప్రసాద్ గారు సభకు అధ్యక్షతవహించారు. శ్రీ చెరుకువాడ నరసింహంపంతులు పైడిమర్రి భానుమతిగారలు ప్రసంగించారు. సభికులకు శ్రీయుతులు పోతాప్రగడ శ్రీరామారావు, ముదిగంటి జగన్నాథశాస్త్రి, పొమర్తి రమణరావుగారలు ప్రోత్సాహం నొప్పారు.

తేతలి

తేతలిగ్రామంలోని కాంగ్రెసువారు ఇటీవలసమావేశమై గ్రామ కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటుచేశారు. అధ్యక్షులుగా శ్రీ పి. తిరుపతిరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. శ్రీరామమూర్తి, కార్యదర్శిగా శ్రీ కళ్లేపల్లి రామరాజు కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు చెజ్జవాడ మూరన్న, నడింపల్లి రామరాజు, పెన్మెత్స మూర్యరాజు, ఎమ్. పద్దాలు, కె. సత్యనారాయణగారలు ఎన్నికైనారు. కలిదిండి సత్యనారాయణరాజుగారు పంచవర్ష ప్రణాళికగురించి ప్రసంగించారు. కొత్తపన్ను ప్రతిపాదనలను విరమించుకోవలసిందిగా ఆంధ్రప్రభుత్వాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

కళ్ళేపల్లిరేగ

కళ్ళేపల్లిరేగ బోర్డు ఉన్నత పాఠశాల పారస్వత సంఘ ప్రథమ సమావేశం ఈ నెల 8 వ తేదీన ప్రధానోపాధ్యాయుడు కె. సి. వెంకటరత్నంగారి అధ్యక్షతన జరిగింది. పంచాయతీబోర్డు అధ్యక్షుడు రాంభొట్ల సత్యనారాయణగారు సభను ప్రారంభించారు. శ్రీ యుతులు ఎల్. నాగభూషణరాయుడు, ఎమ్. వి. నరసింహంగారలు ప్రసంగించారు. బి. శ్రీరామమూర్తిగారి కృతజ్ఞతాభి వందనలతో సభ ముగిసింది.

అమలాపురం

అమలాపురంలోని ఎస్. కె. బి. ఆర్. కళాశాల సాహితీసమితి ఆధ్వర్యాన ఈ నెల 8 వ తేదీన రవీంద్ర వర్ధంతిసభ జరిగింది. వడ్డాది ఆదినారాయణరావుఅధ్యక్షతన అధ్యక్షతవహించారు. శ్రీయుతులు కందుకూరి రామచంద్రరావు, వారణాశి రామబ్రహ్మం, మైలవరపు వెంకట సీతారామయ్యగారలూ, పలువురు విద్యార్థులూ ప్రసంగించారు.

రామచంద్రపురం

రామచంద్రపురం తాలూకా ఆదివారపుపేట గ్రామంలో జేరుచేసిఉన్న శ్రీ శివ బాలయోగిగారు 6 సంవత్సరాల నుంచీ భక్తులకు దర్శనమిస్తూ వచ్చారు. కాని 7-8-55 నుంచి కొన్ని సంవత్సరాలవరకూ ఆయన దర్శనం లభించదు. వారి ఆజ్ఞప్రకారం మందిరం తలుపులు మూసివేస్తారు.

కోవెలకుంట్ల

కోవెలకుంట్ల మధ్యనిషేధశాఖ సబ్ ఇన్‌స్పెక్టరు సి. సుబ్బారావుగారు తమ సిబ్బందితో ఈ నెల 6 వ తేదీన హరివరం, క్రిష్టిపాడు గ్రామాలపై దాడిచేసి 495 గ్యాలన్ల సారాపూట, 2 సారాబట్టీలు, 4 గ్యాలన్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఇద్దర్ని ఈ సందర్భంలో అరెస్టుచేసి కేసుపెట్టారు.

కొడిగేపల్లి

హిందూపురం తాలూకా కొడిగేపల్లి గ్రామంలో జాతీయవికాస కార్యక్రమంక్రింద గ్రామస్తులందరూ ఉమ్మడిగా ఉపయోగించుకోవేందు కొక భవనం నిర్మించాలని పంచాయతీబోర్డు నిర్ణయించారు. ఆ భవన నిర్మాణానికి ప్రజల తరఫున రు 1500 విరాళం ఇవ్వడానికి ఖాన్‌బహద్దూర్ బుడేసాహెబ్ గారు అంగీకరించారు. త్వరలో ఈ భవనానికి బుడేసాహెబ్ గారు శంకుస్థాపన చేస్తారు.

కరివెన

కరివెనగ్రామంలో 9-వ తేదీనకరివెన దినోత్సవం జరిగిందిటి. విశ్వనాథంగారి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ ఎమ్. వెంకటసుబ్బారెడ్డి, ఎమ్. సుబ్రహ్మణ్యశర్మ, వెంకటసుబ్బయ్య గారలు ప్రసంగించారు.

చందనపల్లె

చందనపల్లె పంచాయతీబోర్డు అధ్యక్షుడు ఎమ్. ఎ. దొడ్డన్నగారు టి. సి. రాజన్‌గారి గౌరవార్థం సభ ఏర్పాటు చేశారు. సభకు నాగరాజన్‌గారు అధ్యక్షత వహించారు. చెట్టుమగువారిపాళెం గ్రామ పంచాయతీ అధ్యక్షుడు మరుస్వామి గౌడ్‌గారి కృతజ్ఞతాభివందనలతో సభ ముగిసింది. హోసూరు ఆంధ్రుల స్థితిగతులను తెలుసుకొనడానికి ఆప్రాంతంలో పర్యటించి శ్రీ రాజన్ ఇక్కడికి వచ్చారు. శ్రీయుతులు టి. ఆర్. గౌడ్ వి. వి. రమణగారలు కూడా ఆయనవెంట నున్నారు.

చింతలపూడి

చింతలపూడిలోని "శ్రీ సరస్వతీ ప్యూపుల్స్ పబ్లిక్ గ్రంథాలయాన్ని" ఈ నెల 4 వ తేదీన కేంద్ర గ్రంథాలయంగా ప్రభుత్వానికి స్వాధీనంచేసిన సందర్భంలో సభ జరిగింది. గ్రంథాలయ పాలకవర్గం అధ్యక్షుడు జల్లిపల్లి గోపాలరావుగారు ఆహ్వానితులనూ, గ్రంథాలయ నిర్వాహకులనూ అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీకాకుళం

జిల్లా మున్సబులుగా నియమితులైన శ్రీకాకుళం యువ న్యాయవాదులు శ్రీ కింతలి సీతారామస్వామి, బుర్రా శంకరశాస్త్రి, అడిషనల్ మున్సిఫ్ శ్రీ శాస్త్రిగారల గౌరవార్థం ఈ నెల 6 వ తేదీన విందుజరిగింది. న్యాయవాద సంఘం ఏర్పాటుచేసిన ఈ విడ్డోలు సభకు పుల్లెల విశ్వనాథం పంతులుగారు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు చల్లా నరసింహం, వెంటా ప్రగడ సూర్యారావుపంతులు, పెండ్యాల వెంకట్రావు పంతులు, సబార్డినేట్ జడ్జి శ్రీ జగన్నాథాచారి, జిల్లా మున్సిఫ్‌గారలు ప్రసంగించారు. ముగ్గురు అతిథులు సముచిత రీతిని కృతజ్ఞత నొప్పారు. కందుకూరి నారాయణరావుగారి కృతజ్ఞతాభి వందనలతో సభ ముగిసింది.

నర్సారావుపేట

విశ్వబ్రాహ్మణ పేదవిద్యార్థులకు సహాయం చెయ్యడానికి నర్సారావుపేటలోకా విశ్వబ్రాహ్మణులు విశ్వబ్రాహ్మణ విజ్ఞానసమితిని ఏర్పాటు చేశారు. ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు: శ్రీ దీవి కోటేశ్వరరావు; ఉపాధ్యక్షులు: శ్రీ చిలకలపూడి అప్పారావు, పలిచేటి సూర్యనారాయణ, తాడికొండఅంజనేయులుగారలు; కోశాధికారి: కొప్పరపు మణిభూషణాచార్యులు; కార్యదర్శులు:- శ్రీ ఇంకొల్లు శంకరరావు, ఆత్తిలూరి సూర్యనారాయణగారలు; మరి 12 మంది కార్యవర్గసభ్యులు. ఆనాటి సమావేశానికి డాక్టరు కె. సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షతవహించారు.

సభలు సమావేశాలు

విశాఖపట్టణం

ఆగస్టు 18 వ విశాఖపట్టణంలో ఆంధ్రరాష్ట్ర కార్మికసంఘ కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరగుతుంది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గౌతు లచ్చన్నగారు దీనికి హాజరవుతారు.

రాష్ట్రసంఘ తాత్కాలిక కార్యవర్గం, అనుబంధ సంస్థల అధ్యక్ష కార్యదర్శులూ ఈ సమావేశంలో పాల్గొని రాష్ట్రంలో కార్మికోద్యమ స్థితిగతులు గురించి, చర్చిస్తారు.

రాజమండ్రి తాలూకా రాజకీయ బాధితుల సమావేశం రాజమండ్రిలోని నాళంవారి సత్రంలో ఈనెల 19 వ తేదీ మధ్యాహ్నం జరుగుతుంది. తెలికిచర్ల కందాళి వరాహస్వామిగారు అధ్యక్షతవహిస్తారు.

విజయవాడ

శాసనసభ ఐక్య కాంగ్రెసు పార్టీ ఉపాధ్యక్షులు అయ్యదేవర కాళేశ్వరరావు, విజయవాడ పురపాలకసంఘ నూతన అధ్యక్షులు పోతిన గణపతిరావు పౌత్రుడుగారలకు ఆగస్టు 15 సాయంత్రం శ్రీ హనుమంతరాయ గ్రంథాలయ మందిరంలో సన్మానం జరుగుతుంది. సభకు శాసనసభ్యులు ఎం. రంగయ్య ప్పారావుగారు అధ్యక్షతవహిస్తారు. సర్దార్ మరుపిల్లి చిట్టిగారు (శాసనసభ్యులు) పతాకం ఎగరవేస్తారు. దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారు ఉపన్యసిస్తారు.

15 వ తేదీ సాయంత్రం 6 గంటలకు హనుమంతరాయ గ్రంథాలయావరణలోనే 'అరుణోదయ' అధ్వర్యాన స్వాతంత్ర్యదినోత్సవాలు జరుగుతాయి. అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షతవహిస్తారు.

నంబికారువద్ద ఆకాశవాణి భవనాలు

విజయవాడ, ఆగస్టు 9: నంబూరు వద్ద రేడియో ట్రాన్స్మిటరు భవన నిర్మాణం ఈనెల 13 వ తేదీన ప్రారంభమవుతుందని తెలుస్తున్నది. ఈ భవనానికి లక్షరూపాయలు ఖర్చుకాగలదని అంచనా. (స్వ. వి.)

బాలికను కొట్టిన బాలకులు

సెషన్సు విచారణకు పంపిస్తూ ఉత్తరువు

గుడివాడ, ఆగస్టు 8: భీమవరం నుంచి గుడివాడకు వచ్చే రైలులో 10-6-55 న ప్రయాణం చేస్తున్న కాపు దాసి సుశీల అనే 11 సంవత్సరాల బాలికను రాళ్లు రువ్వి గాయపరిచారనే నేరంమీద మండేపల్లి సుబ్బారావు, చిరుపల్లి భాస్కరరావు అనే ఇద్దరు కొల్లకాపరులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరూ కూడా చిన్నబాలే. ఒకరి వయస్సు 11 సంవత్సరాలు రెండవ పిల్లవాడి వయస్సు 10 సంవత్సరాలు. వీళ్లిద్దరూ గొడ్లను కాచుకొంటు రైలు మీద రాళ్లు రువ్వారట. వాటిలో ఒక రాయి విజయ సుశీలతలకు తగిలి గాయపడ్డది. పోలీసులు వెంటనే రైలును ఆపించి పారిపోతున్న ఈ యిద్దర్నీ పట్టుకొని గుడివాడ స్టేషనరీ సబ్ మేజస్ట్రీట్ కోర్టులో కేసుపెట్టారు. స్టేషనరీ సబ్ మేజస్ట్రీట్ ఎ. శ్రీనివాసరావుగారు కేసు విచారించి రైల్వేచట్టం 127 వ సెక్షన్ కింద నేరమారోపించి కృష్ణాజిల్లా సెషన్సుకోర్టుకు విచారణకు పంపించారు.

హత్యానేరంపై సెషన్సు విచారణ

గుడివాడ, ఆగ 8: కొసాని పున్నయ్య అనే ఆయనను హత్యచేశాడనే నేరానికి గాను గుడ్లవల్లేరు గ్రామ కాపు రౌడీలు యారగాని శ్రీబేబి వంకటేశ్వరరావు అనే బాబులు అనే ఆయనను ఇండియన్ పీనల్ కోడ్ 302 వ సెక్షన్ ప్రకారం సెషన్సు విచారణకు పంపిస్తూ గుడివాడ స్టేషనరీ సబ్ మేజస్ట్రీట్ ఎ. శ్రీనివాసరావు గారు ఉత్తరువులు ఇచ్చారు.

ముసలమ్మను హత్యచేయ ప్రయత్నం

గుడివాడ, ఆగస్టు 8: ఒక ముసలామె వద్దనున్న వస్తువులను అపహరించే నిమిత్తం తినుబండారాలతో గన్నేరు గింజలను ఆమెచేత తినిపించడానికి ప్రయత్నిస్తూండగా గుడివాడ రైలు స్టేషన్‌ప్లాట్ ఫారంమీద రైల్వే సి. ఐ. డి. పోలీసులు, కత్తిక అనే నంబూరి సుబ్బారావు అనే ఆయనను అరెస్టుచేసి కేసు పెట్టారు. గుడివాడ స్టేషనరీ సబ్ మేజస్ట్రీట్ ఎ. శ్రీనివాసరావుగారు ఇండియన్ పీనల్ కోడ్ 328 వ సెక్షన్ ప్రకారం సుబ్బారావు మీద నేరం ఆరోపించి ఈనెల 5-వ కృష్ణాజిల్లా సెషన్సుకోర్టు విచారణకు పంపించారు.

నిద్రిస్తున్న మనిషిపై అఘాయిత్యం

బాపట్ల, ఆగస్టు 9: నిన్న అర్ధరాత్రివేళ, ఈ పట్టణం వాస్తవ్యులు సిద్ధం లక్ష్మీ నారాయణగారి చేతిపై ఎవరో కత్తితో పొడిచి పారిపోయారు. ఆయన నిద్రిస్తూ ఉండగా ఈ పని జరిగింది. ఆయనను వెంటనే ఆస్పత్రిలో చేర్చారు.

ఈ దారుణ కృత్యం చేసిన వారి కోసం స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు కె. వి. ఆర్. వట్నాయక్ గారు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

రైలుకిందపడి స్త్రీమరణం

బాపట్ల, ఆగస్టు 10: 50 సంవత్సరాల స్త్రీ బాపట్ల సమీపంలో గూడ్సు రైలు కిందపడి మరణించింది. రైల్వేశాఖ పోలీసు హెడ్‌కానిస్టేబుల్ శవ పంచాయతీ జరిపించారు.

బాలుని దుర్మరణం

నెల్లూరు, ఆగస్టు 11: షేక్ బసీద్ అనే పది సం॥ల బాలుడు ఈ ఉదయం చెన్నపట్టం తెనమీదుగా సైకిలుపై వస్తూ లారీ క్రిందపడి మరణించాడు. స్వ. వి

బాపట్లలో చోరీలు

బాపట్ల, ఆగస్టు 10: బాపట్లలో రాత్రివేళ దొంగతనాలు ఎక్కువైనవి. ఈ నెల 9 వ తేదీన పి. వసంతిరావు గారింటికి కన్నం వేసి 50 రూపాయలు, 1100 ఖరీదు చేసే నగలు ఎత్తుకుపోయినారు. ఇంట్లోని వారు కేకలు పెట్టగా ఇద్దరు స్త్రీలనూ, 15 ఏండ్ల కుర్రవాణ్ణి గాయపరిచి పారిపోయారు. వేకువ జామున మార్కెట్ బజారులోని 3 ఇండ్లకు కన్నం వేయడానికి ప్రయత్నించారు. కాని ఇండ్లల్లోని వారు కేకలుపెట్టగా పారిపోయారు. ఆ తరువాత మార్కెట్ సమీపంలోని ఒక ఇంట్లో జొరబడి ఒక స్త్రీ మెడలోని రూ 150 ఖరీదు చేసే గొలుసు కొట్టుకుపోయారు. అడ్డం వచ్చిన మరో స్త్రీ కాలిని గాయపరిచారు. పోలీసులు ఈ దొంగతనాలను గురించి దర్యాప్తు సాగిస్తున్నారు.

హైదరాబాద్‌లో వార్షిక పరిశ్రమ

హైద్రాబాదు, ఆగస్టు 11 హైద్రాబాదులో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద 20 లక్షల రూపాయల ఖర్చుతో ఒక వార్షిక పరిశ్రమల యంత్రాగారం నిర్మింపబడగలదని తెలుస్తున్నది. దీనిలో అన్ని రకాల వార్షికములు తయారుచేస్తారట. హైదరాబాదులో ఆముదం వుత్పత్తి భారతదేశంలో అన్ని రాష్ట్రాలకన్నా బాగా ఎక్కువ. ఇది నూతనంగా స్థాపింపబోయే వార్షికముల పరిశ్రమకు బాగా సహాయపడగలదని తెలుస్తున్నది.

ఆకాశవాణి

ఆదివారం, ఆగస్టు 14

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 6-55 ప్రసార విశేషాలు 7 తెలుగు వా. 7-15 మద్రాస్ (బి) వలె 7-30 (ఎ) వలె 8 ఆంగ్ల వా. మ॥ 1 మద్రాస్ వలె 1-30 (ఎ) వలె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 4 బొమ్మరిల్లు.

సా॥ 5-05 "సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్" ఉపన్యాసములు. సి. రాజగోపాలాచారి ప్రారంభోపన్యాసం. ఇస్తారు. బొంబాయి గవర్నరు మొరార్జీ కృష్ణ మెహతాలతో అధ్యక్షతన వహిస్తారు. కేంద్ర సమాచార రేడియో ప్రసారశాఖ మంత్రి ఈ ఉపన్యాసాలు ఏర్పాటు చేయడంలోగల ఉద్దేశ్యాలను వివరిస్తారు. బొంబాయి ముఖ్యమంత్రి మురార్జీ దేశాయి ఉపన్యసిస్తారు. (ఈ ప్రత్యేక కార్యక్రమం బొంబాయి రేడియో కేంద్రంనుండి ప్రసారం చేయబడుతుంది) 6 గీతావళి-కె. టి. ఆచార్యులు 6_15 ప్రాంతీయ వా. 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా. 7-15 గ్రామ॥ కార్యక్రమం 7-30 ఆకాశవాణి (స్టూ-రి) 8 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ. 8_30 ఢిల్లీ వలె 8_45 గానసుధ (రి) 9 ఆంగ్ల వా. 9_15 అష్టపదులు-కె. టి. ఆచార్యులు 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం-వర్ష సంగీత్ (ఢిల్లీ) 11 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 నేటి కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళమున వా. 7-30 లలితగీతాలు 8 అం. వా. 8-15 టి. వి. సుందరరాజన్.

సు॥ 1 ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి 1-30 (రి) 1-40 హిందీ వా. 1-50 (రి) 2 తమిళమున వా. 2-30 తిరుచి వలె 3 రుక్మిణీరాజగోపాలన్ ఆర్. కె. వెంకట రామశాస్త్రి వయోలిన్ కల్పాతి రామనాథన్ మృదంగం 4 బి. వలె.

సా॥ 5-5 "సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్" ఉపన్యాసములు (బొంబాయి నుండి రిలే) 6 అం. వా. 6-10 క్రీడా సమీక్ష (అం) 6-15 ప్రాంతీయ వా. 6-25 వి. శ్రీకంఠ అయ్యర్ వీణ 7-15 తమిళమున వా. 7-30 సంధ్యాగానం (రి) 7-45 ఎస్. లక్ష్మీ సుబ్రహ్మణ్యం 8-30 ఢిల్లీవలె 8-45 బి. వలె 9 అం. వా. 9-15 ఐక్యరాజ్యసమితి కార్యక్రమం 9-30 శర్మాల్ సుబ్రహ్మణ్యం 9.45 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగున వా. 7-15 ఉదయగానము (రి) 7-30 తమిళసాటిక 8 ఎ. వలె 8-15 కన్నడమున వాటిక 8-30 కవితాగోష్ఠి (మలయాళమున).

మ॥ 1 ఎ. వలె 1-30 అం. వా. 1-40 (రి) 1-50 తెలుగున వా. 2-20 ఆటవిడుపు 3 ఎ./వలె 4 లలితగీతం.

సా॥ 5-30 కీవలూర్ మణ్ముఖ సుందరం. 6 ఎ వలె. 6-25 లలిత గీతము. 6-30 (గాము॥ కార్యక్రమం. పారిజాతాపహరణము-(హరికథ) సి. బన్నీబాయ్. 7 తెలుగు వా. 7-15 హరికథ (2 వ భాగము). 7-30 ఎ వలె. 7-45 తపాల్ పెట్టి (త). 8 ఎ వలె. 8-30 జి. శ్రీనివాసన్, ఎస్. కోమలవల్లి-వయొలిన్. 9 ఎ వలె. 9-15 శీర్కాలి సుబ్రహ్మణ్యం. 9-30 ఢిల్లి వలె. 11 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-50 సుప్రభాత్. 6-55 కార్యక్రమ సమీక్ష. 7 తెలుగు వా. 7-15 సంగీతపాఠం. 7-30 గీతావళి. 7-45 జాతీయ గీతాలు. 8 ఆంగ్ల వా. 8-15 హిందీ వా. 8-30 ఖయాల్. 8-55 ప్రగతి నివేదిక (హిందీ). 9 ఆబోబచ్చా. 9-45 బాల వినోదం.

మ॥ 12-30 ఆకాశవాణి (రి). 12-50 మరాటీ వా. 1 ఖయాల్. 1-30 (రి). 1-50 తెలుగు వా.

సా॥ 5-05 "సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఉపన్యాసములు" (ప్రత్యేక కార్యక్రమం) బొంబాయినుండి రిలే. 6 మరాటీలో కార్యక్రమం. 6-30 గోద్ గానీ (రి). 6-40 స్థానిక ప్రకటనలు. 6-45 జానపద గీతాలు. 7 తెలుగు వా. 7-15 గ్రామసీమ. పశు వ్యాధులు: పశువాత క్రిములవల్ల కలిగే వ్యాధులు. (ప్రసంగం) డా॥ సి. వెంకటేశ్వరరావు. 7-45 కన్నడ వా. 8 విజ్ఞాన శాస్త్ర పురోగతి-సమీక్ష. డా॥ ఎస్. వి. సుబ్బారావు. 8-15 ఎస్. నాగభూషణం-వయోలిన్. 8-30 ఢిల్లీ వలె. 8-45 నాగభూషణం- వయోలిన్. 9 అంగ్ల వా. 9-15 ఢిల్లీ వలె. 11 ప్రసార సమాప్తి.

గాంధీ జయంతి

రాజమండ్రిలో సన్నాహాలు

రాజమండ్రి, ఆగస్టు 10: రాజమండ్రి గాంధి జయంత్యుత్సవ నిర్వాహక సంఘ కార్యదర్శి ఇలా ప్రకటిస్తున్నారు.

ఈ సంవత్సరం గాంధి జయంత్యుత్సవాలను సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2 వరకూ ఘనంగా జరుపనిశ్చయించబడింది. గవర్నర్ శ్రీ త్రివేదీ ప్రారంభోత్సవం చేస్తారు. నూలు వడకడం, మొదలైనవి నిర్మాణ కార్యక్రమాలు, గాంధీయ సిద్ధాంతాలపై గోష్ఠి, ఖాదీ గ్రామ ప్రదర్శనం, ఆంధ్ర సాంస్కృతిక ఉత్సవాలు ఏర్పాటు చేయబడతాయి. (స్వ. వి.)

క్రీడారంగం

వార్సా హాకీలో ఇండియా గెలుపు

వార్సా, ఆగస్టు 11: ఇక్కడ ప్రపంచ యువజనోత్సవ పోటీలలో జరుగుతున్న హాకీపోటీలో నిన్న భారతదేశం చైనాల్సులో పోలెండ్‌ను ఓడించింది (4-0) ఆట సగానికి ఒక్క గోలుమాత్రమే చేసింది. ఉధాంసింగ్ ఆగోలు చేశాడు.

రెండో సగంలో సుహైనాధన్ వరసగా 3 గోలులు చేశాడు. మొన్న సెమిఫైనల్సులో ఇండియా ఈజిప్టును 6 గోలులతో ఓడించింది (6-0) మొదటి సగంలో బల్బీర్ జూనియర్ 3, ఉధాంసింగ్ 1 గోలులు చేశారు. రెండవసగంలో ఉధాంసింగ్, బక్షీష్‌సింగ్ చెరొక గోలుచేశారు.

బొంబాయి టేబుల్ టెన్నిస్

బొంబాయి, ఆగస్టు 11: నేషనల్ టెన్నిస్ చాంపియన్ ఉత్తమ్‌చందరాణా నిన్న యిక్కడి బొంబాయిరాష్ట్ర చాంపియన్‌షిప్ సింగిల్స్ ఫైనల్సులో యతీన్ వ్యాస్‌ని ఓడించాడు (18-21, 21-9, 19-21, 23-21, 21-17).

ఫైనల్సులో చందరాణా, డి. పి. సోహాయాలు, డి. పి. సంపత్, కె. ఆర్. చంద్రోర్కర్‌లను ఓడించారు. (21-18, 21-15, 21-17) మిక్స్‌డ్ డబుల్స్‌లో ఖాకర్సే, మీనాక్షరం జేలు చందరాణా, మిస్ డేసుజాలను ఓడించారు. (14-21, 16-21, 21-11, 21-17, 21-17)

జూనియర్ సింగిల్స్‌లో జి. ఆర్. దివాన్ కె. సి. వోరాను ఓడించారు- (18-21,

పాతిపెట్టినధనం

లూధియానా, ఆగస్టు 11: దేశవిభజన కాలంలో పాకిస్తానుకుపోయి భారతి-పాకిస్తాన్ ఒప్పందాన్ని పురస్కరించుకొని దాచిపెట్టిన ధనాన్ని వెలికితీసేటప్పుడు దాచిపెట్టిన వ్యక్తి అనే అతను ఒక్క దెబ్బతో మృత్యువాతపడ్డాడు. ఇతనికి ఇవ్వాళ్లే పూర్వం తాను దాచిపోయిన 30 వేల రూపాయలు కాస్తా నెదరకుండా లభించాయి.

దేశవిభజనకు పూర్వం ఇతను లూధియానాలో వుండేవాడు. పాకిస్తానుకు వెళ్లేప్పుడు ఇక్కడి తనయింట్లో 30 వేల రూపాయలు అన్నీ నోట్లు పాతిపెట్టి వెళ్లాడు. ఇవ్వాళ్లి భారతప్రభుత్వం ఉద్యోగి కేహార్‌సింగ్ సమక్షంలో త్రవ్వి వెలికితీశాడు. ప్రస్తుతం ఈ ధనాన్ని అతనిచేత స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేయించారు.

ఘనవైద్యునిరాక!

* విజయవాడ * మద్రాసు * బెంగుళూరు * మైసూరు * హైదరాబాదు నగరముల పిలుపు ననుసరించి.

కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ. వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్న కల్ప" విని పెట్టిన వాడు ఇండియాలో ని ముఖ్యనగరాలకు ప్రతినెల విచ్చేసెదరు.

* విజయవాడ-2 *
ప్రతినెల 13 తేదీ, వెల్‌కంహోటల్, సుమతి థియేటర్, గాంధినగర్. ఫోన్ : 286.

* మదరాసు *
ప్రతినెల 14, 15 అంబాసిడర్ హోటల్, 161, మౌంట్‌రోడ్డు, ఫోన్ : 86928.

* బెంగుళూరు *
ప్రతినెల 16&28 తేదీ సాయంత్రం తాజ్ మహల్‌హోటల్, గాంధీనగర్, ఫోన్:2422.

* మైసూరు *
ప్రతినెల 17 తేదీ, ఇంద్రభవన్ హోటల్, కృష్ణమంతరి రోడ్, ఫోన్ : 590.

* హైదరాబాదు *
ప్రతినెల 29 తేదీ, తాజ్‌మహల్ హోటల్ సికింద్రాబాద్, ఫోన్ : 5591.

ఉదయం 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు మధ్యాహ్నం 4-0 నుండి రాత్రి 7-30 వరకు రోగులు కలుసుకొని సలహా పొందుడు.

కార్యక్రమం తప్పకుండుటకు వీడు ప్రయాణమునకు ప్రయాణము చేయుడు.

"నవరత్న కల్ప" వాడండి
దీర్ఘకాలము, ముత్యము, వగడము, పగడము, మరకతము, నీలము, నీలమణి, వైఢూర్యము, నీలవగం రాళ్లు కలవినది.
వర్ధమాన బలహీనత, నపుంసకత్వమునకు గురియైన రక్తానికి, వీర్యానికి, మూలవ్యాధి, దీర్ఘవ్యాధి, ఆరోగ్యమునిచ్చుటలో
విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, మధురై, తిరుచినాపల్లి, కోయంబుత్తూరు, కాలికట్, తిరువూరు, ఎర్నాకులం, తిరువేంద్రం, నాగర్‌కోయిల్, తిరునల్వేలి. క్యాంపుల అడ్రసు కరపత్రికలు వ్రాయండి.
NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams : "Navratna" Phone 401

డి. ఎస్. జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి వారిచే నియమింపబడిన శ్రీ బోడా వెంటయ్య గారి పేరిట పాలసీ నెం. 9705 పోయినదనీ, ఈ క్రింది సంతకంచేసిన వారికి ఈ తేదీనుండి ఒక నెలలోగా ఎట్టి వ్యక్తులు దాఖలు కానట్లయితే, డూప్లికేట్ పాలిసీ జారీచేయబడునని యిందు మూలముగా నోటీసు యివ్వడమైనది.
బి. ఆర్. టోలెట్, మేనేజరు.

స్థాపితము : 1920 సంవత్సరం.
సమస్త దర్మ వ్యాధులకు, పెద్దవి మచ్చలు వగైరాలకు చికిత్సా నిపుణులు.
శీఘ్రగా, సలహా ఉచితము.
రెడ్డి & కో, (రిజిష్టర్డు)
గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా. (వయా) తణుకు.

ట్యూబులలో ఎందుకు



ఏసాలలో కాకుండాను
? దినుసులుపరిశుద్ధము గాను చురుకుగాను ఉండును.
? మరినము కాజాలవు.
? పలసినంత తీసికొన వీలగుటచే అటి వచ్చుట రూడి.
నోపెయిన్ బామ్
తళతళమూ మీలు వేయబడిన ట్యూబులలో
పులినొప్పి, కండరముల నెప్పులు, గుండె జబులుబలకు
కలకత్తా కెమికల్ వారి వస్తువు
మద్రాసు ఆఫీసు : 5/149, బ్రాడ్వే, మద్రాసు.



మద్రాసురాష్ట్ర సంగీత నాటక సంఘానికి గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ ఈ నెల 10 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి కామరాజ్, రాజాజీ, గవర్నర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి. వి. రాజమన్నార్; రుక్మిణీ అరుండేల్, ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం, పతంజలిశాస్త్రి గారలను ఈ చిత్రంలో చూడవచ్చు.

గాజుల పరిశ్రమలో శిక్షణా కేంద్రం

గుట్టూరులో పరిశ్రమలశాఖ సహాయ డైరెక్టరు ప్రారంభోత్సవం

హిందూపురం, ఆగస్టు 9: ఇక్కడికి సుమారు 30 మైళ్లి దూరంలో కాశీ-కన్యాకుమారీ అగ్రంరోడ్డుమీద నున్న గుట్టూరుగ్రామంలో పూరీ గాజులను తయారుచేసే పనిలో శిక్షణ యిచ్చే కేంద్రానికి ఆంధ్రప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యశాఖల డిప్యూటీ డైరెక్టరు పి. పోలిరెడ్డిగారు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

పోలిరెడ్డిగారు నిన్న ఇక్కడికి వచ్చారు. శాసనసభ ఉపసభాపతి శ్రీ కల్లూరు సుబ్బారావు, డి.భీమిశెట్టిగారలు వంట రాగాఇక్కడినుంచిమోటారుకారులో పోలిరెడ్డిగారు గుట్టూరు వెళ్లారు. గాజు పరిశ్రమ సాంకేతిక ప్రవీణుడు శ్రీ హెచ్. రామచంద్రరావు తదితర అధికార అనధికార ప్రముఖులు పోలిరెడ్డి గారికి స్వాగతం ఇచ్చారు.

ఆ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ పోలిరెడ్డిగారు ఇట్లా అన్నారు: గుట్టూరులో గాజుల పరిశ్రమ ఒకప్పుడు చాలా బాగా జరిగేది. విదేశాలనుంచి గాజులు రావడంతో ఇక్కడ ఈ పరిశ్రమ దాదాపు క్షీణించిపోయింది. బందరు కలంకారీ అద్దకం, గాజులు, పూసలవంటి కుటీర పరిశ్రమలను ఆంధ్ర ప్రభుత్వం ప్రోత్సహించ సంకల్పించింది. కొండపల్లి బొమ్మల పరిశ్రమ, ఏలూరు తివాచీ పరిశ్రమకూడా ప్రభుత్వ దృష్టిలో ఉన్నవి. వీటిలో కొన్నింటికి సహాయం చెయ్యాలని అఖిల భారత ఖద్దరు కుటీర పరిశ్రమలబోర్డు ఇదివరకే నిశ్చయించి గాజులు, పూసల పరిశ్రమల సముద్ధరణకు 3 పథకాలను ఆమోదించారు. వాటి ప్రకారం చిత్తూరుజిల్లా రేణిగుంటలో ఒకటి, అనంతపురంజిల్లా గుట్టూరులో ఒకటి, విశాఖపట్టణంజిల్లా సింహాచలంలో మరొకటి మొత్తం మూడు గాజుల తయారీ కేంద్రాలను నెలకొల్పుతారు. వీటిలో గుట్టూరు కేంద్రానికి ఇప్పుడు ప్రారంభోత్సవం జరుగుతున్నది. సింహాచలం కేంద్రానికి త్వరలో ప్రారంభోత్సవం జరుగుతుంది. రేణిగుంటలో గాజుల తయారీ కేంద్రాన్ని గత మే నెలలో ప్రారంభించడం జరిగింది. ఈ పరిశ్రమకు అవసరమైన ముడిగాజు గూడూరు గాజు ఫ్యాక్టరీ నుంచి సరఫరా అవుతుంది. సుమారు రూ. 50 లక్షలు చేసే గాజులు ఆంధ్రలో ఏటేటా ఖర్చవుతున్నవి. కనుక ఈ కేంద్రాలకు పని పూర్తిగా ఉంటుంది.

సభకు కల్లూరు సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఇట్లా చెప్పారు: సాంఘిక ఆర్థికాభ్యున్నతికి కళలు అవసరం. ఇక్కడ ఈ కేంద్రాన్ని నెలకొల్పుతున్నందుకు ప్రభుత్వాన్ని ప్రశంసించాలి. ఈ కేంద్రంలో గాజులు తయారుచేసే నిపుణులు తయారై పరిశ్రమను అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను.

డిప్యూటీ డైరెక్టరుకు పి. అప్పిరెడ్డి గారు కృతజ్ఞతాభి వందనలు సమర్పించారు. ఆ తరువాత గాజులను తయారు చేసే పద్ధతుల ప్రదర్శన జరిగింది. జి. ఆర్. కె. మూర్తిగారి కృతజ్ఞతాభి వందనలతో సభ ముగిసింది.

రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి

కర్నూలు, ఆగస్టు 12: రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి వి. కె. రావు (వి. సి. ఎస్) గారు ప్లానింగ కమీషన్‌తో చర్చలు ముగించుకొని బుధవారంనాడు ఢిల్లీనుంచి తిరిగి వచ్చారు.

శరణార్థుల సమస్య

ఉపరాష్ట్రపతి అభిభాషణ

కలకత్తా, ఆగస్టు 10: భారత ఉపాధ్యక్షులు డాక్టరు రాధాకృష్ణ ఈ వేళ ఇక్కడ ప్రసంగిస్తూ ప్రభుత్వము, ప్రజలు శరణార్థుల సమస్యను ప్రముఖ సమస్యగా పరిగణించాలని అన్నారు.

టాలిగంజ్ లో శరణార్థి శిబిరాలు ప్రాంతంలో ప్రసంగిస్తూ డాక్టరు రాధాకృష్ణ ఇలాగన్నారు: "ప్రభుత్వానికి దేశసంరక్షణ మొదలైన సమస్యలెన్నో ఉండవచ్చును. కాని పరిస్థితుల ప్రభావంవల్ల శరణార్థులయినవారి సమస్య ప్రముఖ సమస్యగా పరిగణించాలి. మధ్యప్రాచ్యంలోను, యూరప్‌లోను కూడా ఈ సమస్య ఉన్నది. కాని అది మనకున్నంత గొప్పసమస్యకాదు. ప్రతి శరణార్థికి రక్షణ ఏర్పడేవరకు భారత ప్రభుత్వంలో ఎవరికి సంతృప్తి లభించజాలదు. మనదేశంలో కులమత కక్షుల వల్ల చిన్నాభిన్నస్థితి ఏర్పడుతున్నది. కాని మనం అందరము సానుభూతి ధర్మం అవలంబించి ఈ పరిస్థితి నెదుర్కోవాలి. శరణార్థి విద్యార్థులందరికి ఆత్మవిశ్వాసం కలిగించాలి.

ఈ ప్రసంగానికి పూర్వం డాక్టరు రాధాకృష్ణ శరణార్థులేర్పరిచిన గృహ పరిశ్రమల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

"భారతరత్న" శ్రీ నెహ్రూ

శ్రీ చాందాకు హాంగ్‌కాంగ్ వచ్చేవరకు తెలియదట

కలకత్తా, ఆగస్టు 11: శ్రీనెహ్రూకు "భారతరత్న" బిరుదం ప్రసాదించబడిన సంగతి హాంగ్‌కాంగ్‌లోనే తమకు తెలిసిందని నైనా నెళ్ళిన భారత సాంస్కృతిక ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎ. కె. చాందా (విదేశాంగశాఖ ఉపమంత్రి) నేడిక్కడ విలేఖరులకు చెప్పారు.

పెకింగ్ వదలి వెళ్లిడంతోటే అసలు ఇతర ప్రపంచంతో సంబంధమే పోయిందట. చీనా పత్రికలు చదవలేకపోవడం, హైగా ఇంతవరకు మావో, చౌఎన్‌లైలు సైతం పర్యటించని మారుమూల ప్రాంతాలకు తాము వెళ్లడం ఇందుకు కారణమని కూడ చెప్పారు.

ఫొటో టైప్ సెటర్: రష్యాలో నమూనా

న్యూఢిల్లీ ఆగస్టు 11: ఛాయాగ్రహణంద్వారా పుస్తకాలూ, పత్రికలూ ముద్రించటానికి ఉపయోగించే ఒక 'ఫోటో టైప్ సెటర్' నమూనాను లెనిన్‌గ్రాడ్ ముద్రణాయంత్ర నిర్మాణశాల తయారుచేసిందని 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది. ఒకసారి అచ్చు కూర్చిన విషయాన్ని ఆపరేంగానే ఫిలింమీదికితీసి, దరిమిలాను మళ్ళీ అచ్చు కూర్చవలసిన అవసరంలేకుండా ముద్రించటానికి ఈ యంత్రం పనికివస్తుంది. దీని వ్యయోజనం ఎంతవుంటుందో పరిశోధిస్తారట.



దక్కన్ సైన్స్ పత్రికా సంపాదకులు, కవికిశోర బిరుదాంకితులు శ్రీ జవ్వాజి సుబ్బరాయ గుప్తగారికి విజయవాడ పురపాలక సంఘం వారు పౌరసన్మానం చేశారు

విజయవాడలో కవి సన్మానం

శ్రీసుబ్బరాయగుప్తకు స్వర్ణ కంకణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 10: "కళాభివృద్ధి లేని దేశం అభ్యున్నతి పొందలేదు. కళాపరమైన పురోగమనం లేని దేశానికి ఆదరణ లేదన్నది సత్యం" అని మెన్న హిందూ హైస్కూలు ఆవరణలో జరిగిన శ్రీ జవ్వాజి సుబ్బరాయ గుప్త సన్మానసభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ దేవత సుబ్బారావుగారు అన్నారు.

"కళాకారులను పోషించెడి రాజుల కాలం గతించి పోయింది. కొంతకాకపోతే కొంతయినా కళాపోషణ చేస్తూ వచ్చిన జమీందారులను రద్దుచేశాం ఈ ప్రజాస్వామిక యుగంలో. రాచనగర్లు వదలి రాచబాటలకు రమ్మని సరస్వతిని పెయ్యిబట్టి లాగి వదిలిపెట్టాం. సాహిత్యం అందరకు అందుబాటు కావాలన్న నినాదంతో చిత్రబంధ, శ్లేష కవిత్వాలను వదిలి సూటిగా ప్రజల హృదయాలను ఆర్ద్రంచేసి గిలిగింతలు పెట్టే కవిత్వం వ్రాయడం ప్రారంభించాం. సామాన్యులు కవులైనారు. కాని కళాపోషణ మాత్రం అధికంకాలేదు పరికథా, చాల పలచబడిపోయింది. నాటి రాయలు మదకరీంద్రము నెక్కి స్తే ఈనాడు కవులకు, కళాకారులకు కనీసం బస్సులో సీటు గూడ యివ్వడం లేదు. ఇది శోచనీయం" అని వారు అన్నారు.

శ్రీ గుప్తగారిని "కవిగా, విమర్శకుడుగా, పండితుడుగా, వక్తగా, పత్రికా సంపాదకుడుగా, జ్యోతిష నిత్తెగా, పౌరాణికుడుగా" పేర్కొన్నారు. వారి రచనలను ఆస్వాదించడానికి పూనుకొనవలసిందిగా సన్మాన సంఘం వారికి విజ్ఞప్తి చేశారు.

జవ్వాజి సుబ్బరాయ గుప్తగారు నెల్లూరు వాస్తవ్యులు. దక్కన్ వైజ్ఞానిక పత్రికా సంపాదకులు, "కవికిశోర" బిరుదాంకితులు, పౌరాణికులు.

వారి ఉద్యమం మండితగోష్ఠి ఇది గింది. సన్మానితునితోపాటు శ్రీయుతులు దోమా వెంకటస్వామిగుప్త, కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు జమిలి సమ్మాళ్ళార్, స్వామిశుద్ధ చైతన్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

సాయంత్రం సన్మానసభ జరిగింది. రిటైర్డు జిల్లాజడ్జి అనమలుశెట్టి రంగనాథంశెట్టిగారు సభను ప్రారంభించారు. సన్మానసంఘ అధ్యక్షులు గుడివాడ పేరరాజుగారు ఆహ్వానితులకు స్వాగతమిచ్చారు. సన్మానసంఘ కార్యదర్శి బయ్యన పీర రాఘవరావుగారు నివేదిక సమర్పిస్తూ గుప్తగారికి1945 లో విజయవాడలో ఒకసారి సన్మానం జరిగిందని పేర్కొన్నారు.

విజయవాడ పురపాలక సంఘం తరఫున అధ్యక్షులు పోతిన గణపతిరావు పాత్రుడుగారు పౌరసన్మానంచేశారు.

శ్రీ గుప్తగారికి రు, 1116 లు సువర్ణకంకణం బహూకరించబడినవి. శ్రీ గుప్తగారు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ ఉచితరీతిని సమాధానం చెప్పారు.

శ్రీయుతులు ఉప్పుటూరి వెంకట పున్నయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు, విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పోతిన గణపతిరావు పాత్రుడు, సబ్‌జడ్జి శ్రీయం సత్యనారాయణ, కొంకిమల్లి నాగభూషణరావు బచ్చు వెంకటేశ్వర్లు, అన్నవరపు సుబ్బారావు గుప్త, మల్లెల శ్రీరామమూర్తి, వేదాంతకవి, శ్రీమతి చిట్టూరి రంగమ్మ తదితర ప్రముఖులు ప్రసంగిస్తూ శ్రీ గుప్తగారి గుణగణములను, కవితా శక్తిని కొనియాడారు.

మధ్యమధ్యం శ్రీమతి కె. సుగుణగారు "సుభద్రా కళ్యాణం" హరికథగా గానం చేశారు.

రాత్రికి శ్రీ తెల్లాప్రగడ వెంకటేశ్వర గుప్తగారు "పురూరవ" హరికథగా గానం చేశారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు ఆంధ్ర విద్యుచ్ఛక్తి మంత్రి గౌతు లచ్చన్న, విజయవాడ రామచంద్రారెడ్డి, టి. జి. తిమ్మయ్యశెట్టి, ఆంధ్ర వాణిజ్యమండలి అధ్యక్షులు కె. వి. సోమయాజులు గారలు తదితరులు శుభలేఖలు పంపించారు.

రెండవ ప్రణాళికలో మంచినీటి సౌకర్యాలు

పారిశుద్ధ్యశాఖ ఇంజనీరు ప్రతిపాదనకు ప్రభుత్వ ఆమోదం

కర్నూలు, ఆగస్టు 11: ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన 25 మంచినీటి సప్లయి పథకాలనూ, 14 భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పథకాలనూ రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్పించవలసిందిగా ప్రణాళిక రచనా సంఘానికి శిఫార్సు చెయ్యాలని పారిశుద్ధ్యశాఖ ప్రధాన ఇంజనీరు చేసిన ప్రతిపాదనను ఆంధ్రప్రభుత్వం ఆమోదించిందని ఈవేళ ఇక్కడ అధికారరీత్యా తెలిసింది. ఈ పథకాలకు రూ 5 కోట్లు ఖర్చుకాగలవు.

మొత్తం ఈ 39 పథకాలలోనూ 15 మంచినీటి సప్లయి పథకాలూ, రెండు భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పథకాలూ మొదటి పంచవర్ష ప్రణాళికలో ప్రస్తుతం జరుగుతున్నవి. రెండవ పంచవర్ష ప్రణాళికలో కూడా వాటిని కొనసాగిస్తారు.

మంచినీటి సప్లయి, భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పథకాల కేటాయింపును రూ 6 కోట్లనుంచి రూ 8 కోట్ల 50 లక్షలవరకూ తగ్గించాలని మొదట అనుకున్నారు. కాని, పురపాలక సంఘాలు, మేజరు పంచాయతీలున్న పట్టణాలలో చాలా వాటిలో నీటిసప్లయి సౌకర్యం అసంతృప్తికరంగా ఉన్నదికనుక ఈ పద్దు ఖర్చును తగ్గిస్తే మొత్తంగా కార్యక్రమం మంతా తలక్రిందులై పోతుందని పారిశుద్ధ్యశాఖ చీఫ్ ఇంజనీరు ప్రభుత్వానికి వివరించగా ఇప్పుడీ ఖర్చుకు ఆమోదించడం జరిగింది.

రెండవ పంచవర్ష ప్రణాళికలో అమలు జరుగనున్న ఈ పథకాలవల్ల పురపాలక సంఘాలున్న 22 పట్టణాలకూ, మేజరు పంచాయతీలున్న ఎనిమిది పట్టణాలకూ మేలు జరుగుతుందనికూడా అధికారరీత్యా తెలిసింది.

ఆఫ్రికన్ విద్యార్థికి పాస్‌పోర్టు నిరాకరణ

కేప్‌టౌన్, ఆగస్టు 11: 16 ఏళ్ల ఆఫ్రికా యువకుని దక్షిణాఫ్రికా ప్రభుత్వం పాస్‌పోర్టు ఇవ్వడానికి నిరాకరించినందువల్ల దక్షిణాఫ్రికాలో అంతటా ఈ విషయంలో బాగా వాదోపవాదాలు చెలరేగాయని తెలుస్తున్నది. ఈ యువకుని పేరు స్టెఫెన్ రామాసోదీ. ఇతడికి అమెరికాలో విద్యార్థి వేతనం లభించింది. ఈ వేతనం లభించగానే ఈ విద్యార్థి అమెరికా వెళ్లడానికి పాస్‌పోర్టు కావాలని దరఖాస్తు పెట్టుకున్నాడు.

పాస్‌పోర్టు ఇచ్చే అధికారు లింతచిన్నతనంలో ఈ విద్యార్థి అమెరికా వెడితే అక్కడి పరిస్థితులు కితడు అలవాటు పడలేడనీ, దీనివల్ల ఇతనికి అమెరికా ప్రయాణం ప్రమాదకరంగా పరిణమించ వచ్చునని చెప్పి, ఇతనికి పాస్‌పోర్టు ఇవ్వడానికి నిరాకరించారు.

అమెరికాలో అందరికీ సమానమైన హక్కులున్నాయనీ, ఆ విషయాలీ విద్యార్థి అవగాహన చేసుకోడాని కిష్టపడక, దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఈ విధంగా ప్రవర్తించినదనీ స్టెఫెన్ చదువుకుంటున్న పాఠశాల ప్రధానాధికారి అన్నారు. ఈ విద్యార్థికి ఈ విషయంలో పెద్ద ఆశాభంగం కలిగింది. ఇత నివిషయం విని వలవల ఏడ్చాడట! కాని ఇతని తల్లి దైవానుగ్రహంవల్ల చివరి కంతా సానుకూలపడగలదని ఓదార్చిన దట!

పశ్చిమ న్యూగినీ భవిష్యత్తు

ఆసియా, ఆఫ్రికా దేశాల అభ్యర్థన

న్యూయార్కు, ఆగస్టు 11: పశ్చిమ న్యూగినీ (ఇరియన్) సమస్య పరిష్కారానికి హాలెండు, ఇండోనేషియా ప్రభుత్వాలను తిరిగి శాంతియుత సంప్రతింపులు ప్రారంభించేలా చేయడానికి వీలుగా ఈ సమస్యను త్వరలో జరుగనున్న సమితి సర్వసభ్యసమావేశంలో ఒక చర్చనీయాంశంగా చేర్చాలని ఆసియా, ఆఫ్రికాదేశాలు 15 నేడు ఒక విజ్ఞప్తిని సమర్పించాయి. న్యాయంగా ఈ ప్రాంతంగా ఇండోనేషియాకే చెందితీరాలని ఈ దేశాలు తమ వాదనను పునరుద్ఘాటించాయి. 1954 మధ్యకాలం నుంచి డచ్చివారు రాయబారాలు మానివేయడాన్నీ, కొలంబోరాజ్యాల, బాండుంగ్ సభ సిఫార్సులపైతం లెక్కచేయకపోవడాన్ని వీరు నిరసించారు. ఆసియాలో రోజురోజుకు పెరిగిపోతున్న బలసప్రజల స్వాతంత్ర్యేచ్ఛకు, జాతీయతకు, ఇండోనేషియాలో ఇంకా మిగిలి వున్న ఈ సామ్రాజ్యవాద చిహ్నం, వివిధజాతులమధ్య స్నేహసంబంధాలకు, సుహృద్భావానికి ప్రమాదకరంగా పరిణమించగలదని వీరు పేర్కొన్నారు.

సింహళ భారతీయుల పౌరస్వత్వ సమస్య

కొలంబో, ఆగస్టు 10: పౌరస్వత్వాలు లేనివారు భారతి పౌరస్వత్వం కోరే పక్షంలో, అట్టివారు 55 ఏళ్ళి వయస్సు వచ్చేవరకు సింహళంలో ఉండనిచ్చే విషయంలో భారతి ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపిన తరవాతి సింహళ ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావచ్చునని తెలిసింది.

సింహళంలోని భారత హైకమిషనరు బి. యన్. చక్రవర్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా సింహళ ప్రభుత్వం పై విషయాలాయనకు తెలియజేసింది. ఇండియా సింహళాలమధ్య ఏర్పడిన సంధిపత్రం వ్యాఖ్యానం విషయమై సింహళ ప్రధాన మంత్రికీ భారత ప్రధాన మంత్రికీ సంప్రతింపులు జరుగుతున్నాయనీ యిని తేలేదాకా సింహళంలో ఉండిపోయిన భారతీయుల పౌరస్వత్వ సమస్యలు నిర్ధరింపబడవనీ తెలుస్తున్నది.

గ్రామ పరిశ్రమల ప్రాముఖ్యం

వైకుంఠలాల్ మెహతా విజ్ఞప్తి

పూనా, ఆగస్టు 10: అఖిల భారత గ్రామ పరిశ్రమల సంఘాధ్యక్షుడు శ్రీ వైకుంఠలాల్ మెహతా ఈవేళ ఇక్కడ ప్రసంగిస్తూ గ్రామ పరిశ్రమల అభివృద్ధి ఉద్యమంలో పనిచేసేవారందరూ పంచవర్ష ప్రణాళికలో గ్రామ పరిశ్రమల ప్రాముఖ్యం గుర్తించాలని అన్నారు. "ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మన లక్ష్యాలతో సరిపోలితే మనం సాధించినది చాలాతక్కువ. దేశంలో నిత్యావసర వస్తువుల ఉత్పత్తి బాగాపెంచాలి. దీనివలన మనజాతీయ సంపద బాగా అభివృద్ధి చెందగలదు. గ్రామ పరిశ్రమలలో పనిలేనివారికి చాలామందికి పనులు కల్పించాలి. ఈ విషయంలో మనం సామ్యవాద వ్యవస్థాదృక్పథంతో వ్యవహరించాలి. దీనికి మనం ఈ పరిశ్రమలలో చాలామందికి శిక్షణఇవ్వాలి. ఈ పరిశ్రమలవల్ల గ్రామార్థిక వ్యవస్థా నిర్మాణంలోనే పెద్ద మార్పులు తీసుకురావాలి."

రాష్ట్ర గ్రామపరిశ్రమల ప్రతినిధుల సభకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ మెహతా పై విధంగా ప్రసంగించారు. ఈ ప్రసంగంలో ఈయన గత సంవత్సరంలో ఈ సంస్థ జరిపిన పరిశ్రమల ప్రణాళికల వ్యవహారాలన్నీ సమీక్షించారు.

దేశంలో అన్ని రాష్ట్రాలనించీ వచ్చిన సుమారు నూరుమంది ప్రతినిధులీ సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్రలో జిల్లాల పునర్విభజన

రెవెన్యూమంత్రి వివరణ

కర్నూలు, ఆగస్టు 11: ఆంధ్రరాష్ట్ర ఆర్థికస్థితి బాగుపడ్డ తరువాతనే జిల్లాల పునర్నిర్మాణ వ్యవహారం పరిశీలనకు వస్తుందని రెవెన్యూమంత్రి కల్లూరి చంద్రమౌళిగారు నేడిక్కడ విలేఖరులతో అన్నారు. ఈ విషయంలో తను నిర్ణయంచేసే పని ప్రారంభించడానికి ముందు దీనిలోని సాధక బాధకాలన్నిటినీ జాగ్రత్తగా పరిశీలించుకోవలసి ఉన్నదని ఆయన అన్నారు.

శాస్త్రపరిశోధనాలయం

హైదరాబాద్, ఆగస్టు 11: హైదరాబాదు కేంద్ర శాస్త్ర పరిశోధనాలయం ద్వితీయ పంచవర్షప్రణాళికకింద 59 కోట్ల 22 లక్షలు ప్రారంభి వ్యయానికీ, 6 కోట్ల 85 లక్షలు పాలీనా వ్యయానికీ ఖర్చు పెట్టదలిచినదని తెలుస్తున్నది.

ఈ ధనంతో కేంద్ర శాస్త్ర పరిశోధనాలయానికి కావలిసిన భవనాలు పరిశోధనాగారాలు, నిర్మిస్తారని తెలుస్తున్నది.

జమ్మివారి "లివర్ క్యూర్"

బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులకు క్రమం తప్పకుండా నెలసరి మకాములు

రోగుల సౌకర్యార్థం. ప్రతినెల ఆయా తేదీలలో దిగువచోట్ల మా డాక్టరు మకాంచేయును. దిగువ తెలిపిన వేళలప్రకారం ఆయనను సంప్రదింపవచ్చును. సంప్రతింపు వేళలు: ఉ. 9 గం॥నుండి 11 వరకు సా॥ 3 గం॥నుండి 5 వరకు

స్థలము.	తేది.	అడ్రసు.
హిందూపురం	15 (ఉదయం)	మెసర్సు కె. ఆర్. భాస్కరయ్య సన్సు, డ్రగ్గిస్టులు, స్టీమర్స్.
అనంతపురం	16 (ఉదయం)	మెసర్సు భవానీ మెడికల్ స్టోర్సు, కెమిస్టులు, డ్రగ్గిస్టులు (Extension).
బళ్లారి	17 (ఉదయం)	మెసర్సు ద్వారకనాథ మెడికల్ స్టోర్సు, బెంగుళూరు రోడ్.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,
హెడ్ ఆఫీసు : మదరాసు - 4.
బ్రాంచీలు : అర్కాట్ శ్రీనివాసాచారి వీధి, బెంగుళూరు సిటీ.

దక్షిణ రైల్వే.

వేలం ద్వారా అమ్మకం - రైల్వే గ్రెయిన్‌షాపులలోని బియ్యం, పప్పులు మరియు, అయిల్సు.

ఈ క్రింద పేర్కొన్న బియ్యం, పప్పులు, మరియు అయిల్సు ఈరోడ్ వద్ద గ్రెయిన్‌షాప్‌లోనూ, మరియు తిరుచినాపల్లి గుడ్సు, రాయపురం వద్ద రైల్వే స్టాక్ డిపోలలోనూ వాటి కెదురుగా వివరించిన తేదీలలో వేలం వేయబడును.

వరుస నెం.	వేలం వేసే స్థలం.	వస్తువు	యూనిట్ (సుమారు)	వేలం వేయబడే రమారమి మొత్తం	వేలం తేదీ
1.	రైల్వే గ్రెయిన్ షాప్/ఈరోడ్.	ఉప్పుడు బియ్యం	2 మణుగుల నికరబస్తా.	1280 బస్తాలు.	20-8-55 న 11 గంటలకు
		ఉప్పుడు బియ్యం	డిటో	1880 ,,	
2.	రైల్వే స్టాక్ డిపో, తిరుచినాపల్లి గుడ్సు.	కందిపప్పు	2 మణుగుల 15 శేర్ల నికర బస్తా.	50 ,,	23-8-55 & 24-8-55 11 గంటలకు
		మినప పప్పు	2 మణుగుల 20 శేర్ల నికర బస్తా.	80 ,,	
		శెనగ పప్పు	డిటో	25 ,,	
		ఉప్పు	2 మణుగుల నికర బస్తా.	30 ,,	
		నుంచినూనె	11 పీశెల నికర డబ్బా.	80 టిన్నులు.	
		కొబ్బరినూనె	డిటో	60 టిన్నులు.	
3.	రైల్వే స్టాక్ డిపో, రాయపురం.	ఉప్పుడుబియ్యం	2 మణుగులు నికర బస్తా.	775 బస్తాలు.	26-8-55 & 27-8-55 11 గంటలకు.
		కందిపప్పు	2 మణుగులు 15 శేర్ల నికర బస్తా.	480 ,,	
		మినప పప్పు	2 మణుగులు 20 శేర్ల నికర బస్తా.	80 ,,	
		శెనగ పప్పు	డిటో	175 ,,	
		ఉప్పు	2 మణుగులు నికర బస్తా.	125 ,,	
		నుంచినూనె	11 పీశెల నికర డబ్బా.	880 టిన్నులు.	

వేలంకు సంబంధించిన అమ్మకం షరతులు దరఖాస్తు ద్వారా రాయపురం, తిరుచినాపల్లి గుడ్సు స్టాల్ డిపోల మేనేజర్లు, మరియు ఈరోడ్ గ్రెయిన్‌షాప్ మేనేజరునుండి, ఈక్రింద సంతకంచేసిన వారినుండి పొందవచ్చును.

కంట్రోలర్ ఆఫ్ గ్రెయిన్‌షాప్సు ఆఫీసు, మద్రాసు బీచ్. 9-8-1955.

కంట్రోలర

స్వాతంత్ర్య దిన సంచిక

ఆంధ్ర పత్రిక స్వాతంత్ర్య దిన సంచిక సోమవారం వెలువడుతుంది. ఆదివారం పత్రికతో వెలువడే సారస్వతానుబంధం స్వాతంత్ర్య దిన సంచికతో ప్రచురింపబడుతుంది. రేపు మామూలు పత్రికి అణా కే వెలువడుతుంది. సోమవారం సంచిక 2 అణాలు.

—మేనేజరు.

గంటల పంచాంగం

శ్రీ మన్మథ సం॥ శ్రావణ బ॥ దశమి 1955-సం॥ ఆగస్టు 13 శనివారం శ॥ దశమి 14-24 లోపే 8-55 వర్జ్యం 14-7 ల 15-86 వరకు.

బ॥ ఏకాదశి ఆగస్టు 14 ఆదివారం ఆ॥ ఏకాదశి 11-48 మృగ 7-9 ఆరుద్ర రా॥ 5-15 వర్జ్యం 14-58 ల 16-21 కు.

ఒడి దేయని యొనరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
పారంబుగ నవి సేయుటకునికి
భవయణము పరమధర పథముంబెల్లన్
(మహాభారతము

శ్రీ మన్మథ సం॥ శ్రావణ బ॥ దశమి
శనివారం

పాకిస్థాన్ కొత్త మంత్రివర్గం

ముస్లింలీగ్ నాయకుడు చౌదరీ మహమ్మద్ అలీ ప్రధాన మంత్రిగా పాకిస్థాన్ మంత్రి వర్గం ఏర్పడింది. అవామీలీగ్‌ను కూడా కలుపుకొని అఖిలపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి చౌదరీ మహమ్మద్ అలీ చేసిన ప్రయత్నాలు అన్నీ విఫలమైనవి. అవామీలీగ్ నాయకుని దే ప్రధాన మంత్రిగా నియమించడానికి కూడా గవర్నరు జనరల్ ఇస్కందర్ మీర్జా అంగీకరించారు. సురవర్దీని ప్రధాన మంత్రిగా నియమించితేనే తాము ప్రభుత్వంతో సహకరిస్తామని అవామీలీగు సభ్యులు ముందిపట్టు పట్టినందువల్ల ముస్లింలీగు-అవామీలీగు రాజీ ప్రయత్నాలు అన్నీ విఫలమై, ముస్లింలీగు-ఐక్యసంఘటన కలయిక సంభవించినది.

ముస్లింలీగ్ నాయకుడు చౌదరీ మహమ్మద్ అలీ ఇక మీదట, దేశీయ, విదేశీ వ్యవహారాల్లో ఏ విధానాన్ని అనుసరించినా, ఇంతవరకూ పాకిస్థానుకు జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని శతవిధాల ప్రయత్నించారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠంచేయడం కొత్త మంత్రివర్గ ప్రథమ కర్తవ్యం. దేశంలోని అన్ని వర్గాల, అన్ని ప్రజల, అన్ని ప్రాంతాల సంపూర్ణ సహకారం లభిస్తేగాని దేశీయ సమస్యల పరిష్కారం సాధ్యంగాదు. తూర్పు పాకిస్థాన్‌కు చెందిన ఐక్యసంఘటన నాయకులు, ముస్లింలీగ్ నాయకులు ఎంతకాలం కలిసి పనిచేయగలరో చెప్పడం కష్టం. ఐక్యసంఘటన నాయకుడు ఫజలుల్ హక్‌గాని, అవామీలీగ్ నాయకుడు సురవర్దీగాని ఖచ్చితమైన, నిర్దిష్టమైన అభిప్రాయాలకు ప్రసిద్ధికెక్కినవారు గాదు. ముస్లింలీగ్‌ను ఓడించే నిమిత్తం కలిసి పనిచేశారు. ఎన్నికలు పూర్తి అయి, తూర్పు బెంగాల్‌లో మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేయవలసిన సమయం వచ్చేసరికి ఆ ఐకమత్యం భగ్నమైంది. ఇప్పుడు ఫజలుల్ హక్ పాకిస్థాన్ మంత్రి వర్గంలో చేరడానికి, ముస్లిం లీగ్‌తో దాదాపు నిన్టి బంధంగా సహకరించడానికి ముఖ్య కారణం సురవర్దీ-చౌదరీ మహమ్మద్ అలీ ఏకం కావడంవల్ల తూర్పు బెంగాల్‌లో ఐక్యసంఘటన ఆధిపత్యం అంతరిస్తుందన్న భయమే. విధానాల్లో ఫజలుల్ హక్‌కుగాని, చౌదరీ మహమ్మద్ అలీకిగాని ఏ కాభిప్రాయం వున్నట్లు ఇంతవరకూ వెల్లడి కాలేదు. కాగా మహమ్మద్ అలీ మంత్రివర్గం పాకిస్థాన్‌ను అగ్నేయాసియా రక్షణ వ్యవస్థలో చేర్చడానికి నిర్ణయించి నప్పుడు తూర్పు పాకిస్థాన్‌లోని అన్ని వర్గాలవారు ఆ నిర్ణయాన్ని తీవ్రంగా ప్రతిఘటించారు. తూర్పు పాకిస్థాన్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ముస్లింలీగ్ ఘోరపరాజయం పొందడానికి అగ్నేయాసియా రక్షణ వ్యవస్థలో పాకిస్థాన్ చేరికే కారణమని విషయజ్ఞులు వ్యాఖ్యానించారు. కొత్త ప్రధాన మంత్రి చౌదరీ మహమ్మద్ అలీ పాకిస్థాన్ వైదేశిక విధానాల్లో మార్పు వుండదని స్పష్టం చేశారు. ఇందువల్ల ఫజలుల్ హక్, వారి ఐక్యసంఘటన తమ విధానాలను మార్చుకున్నట్లు భావింపవలసివస్తున్నది. ప్రాంతీయ స్వపరిపాలన విషయంలో కూడా ఐక్యసంఘటనవారు తమ విధానాన్ని కొంత, వర్తమానావసరాల దృష్ట్యా, మార్చుకున్నట్లు కన్పిస్తున్నది.

ఇప్పుడు ముస్లింలీగ్ నాయకత్వాన ఏర్పడింది సంకీర్ణ మంత్రి వర్గమే అయినా, ఐక్యసంఘటన విధానాల్లో మార్పులు వచ్చినందువల్ల, ఏక పక్ష ప్రభుత్వంగానే వ్యవహరింప వచ్చును. వెనుకటి నాటుగుమంత్రివర్గాలకంటే, ఈ మంత్రివర్గం కొంత వాస్తవిక దృష్టితోను, విశాల దృక్పథంతోనూ వ్యవహరింప వచ్చును. కేంద్రమంత్రివర్గంలో అల్పసంఖ్యాకవర్గాలకు సరియైన ప్రాతినిధ్యం లభించడం ఇదే మొదలు. ఈ మంత్రివర్గం పాకిస్థాన్‌లోని ముస్లిమేతరులకు తాము ప్రభుత్వంతో సహకరిస్తామని అవామీలీగు సభ్యులు ముందిపట్టు పట్టినందువల్ల ముస్లింలీగు-అవామీలీగు రాజీ ప్రయత్నాలు అన్నీ విఫలమై, ముస్లింలీగు-ఐక్యసంఘటన కలయిక సంభవించినది.

ప్రధానమంత్రిపదవిని స్వీకరించిన తర్వాత చౌదరీ మహమ్మద్ అలీ పాక్ రేడియో ద్వారా చెల్లడించిన ప్రభుత్వ విధానాల వివరాలు అంత ఆశాజనకంగాలేవు. కాశ్మీరు సమస్య పరిష్కారమైతేగాని పాకిస్థాన్-భారతదేశాలమధ్య సఖ్యత ఏర్పడదని అన్నారు. ఆ సమస్యాపరిష్కారానికి కొత్తమంత్రి వర్గం ఏవిధానాలను అనుసరిస్తుందో చెప్పలేదు. కాగా కాశ్మీర్ సమస్య తక్షణం పరిష్కారం కావలసిన సమస్యగా తాము భావిస్తున్నామన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠమై, దేశంలో రాజకీయ స్థిరత్వం ఏర్పడితే, మంత్రివర్గం ఉద్రేకం లేకుండా, వాస్తవిక దృష్టితో కాశ్మీరు సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నింప వచ్చును. కొత్త మంత్రివర్గం విప్లవాత్మకమైన విధానాలను అనుసరింప లేకపోయినా, సమస్యల ప్రాధాన్యక్రమం అయినా సరిగ్గా నిర్ణయించుకొని, నూతన దృక్పథంతో వాటి పరిష్కారానికి పూనుకొనవలసివుంటుంది.

రాజమండ్రిలో రాష్ట్రపతికి పౌర స్వాగతం

రాజమండ్రి, ఆగస్టు 12: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఆగస్టు 21 వ తేదీన యిక్కడికి వచ్చినప్పుడు పౌరుల తరపున స్వాగతపత్రం సమర్పించడానికి, యీ పురపాలకసంఘం వారు నిన్నటి సమావేశంలో నిశ్చయించారు.

రెండవ ప్రణాళికలో వంశధార ప్రాజెక్టు

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి ప్రకటన

శ్రీకాకుళం, ఆగస్టు 9: "వంశధారా ప్రాజెక్టు రెండవ పంచవర్ష ప్రణాళికలో నిర్మిస్తారు. విశాఖ పట్టణం నుంచి హైద్రాబాదుకు రైలు మార్గం కూడా రెండవ పంచవర్ష ప్రణాళికలో వేయిస్తారు" అని కోర్లకోట జాతీయ వికాస కార్యక్రమశాఖ అధ్వర్యాన నిర్మించబడిన లోడ్డుకు ప్రారంభోత్సవం చేస్తూ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి గొతులచ్చన్న గారు అన్నారు.

ఆ సందర్భంలో జరిగిన సభకు పార్లమెంటు సభ్యుడు బొడ్డేపల్లి రాజగోపాలరావుగారు అధ్యక్షత వహించారు.

వంశధారా ప్రాజెక్టును వీలైనంత త్వరలో మంజూరు చేయించ వలసిందిగానూ, కళింగ పట్టణం నుంచి శ్రీకాకుళం మీదుగా బత్తిలికి రైలుమార్గం వేయించే ఏర్పాటు చేయించమని కోరుతూ మంత్రి లచ్చన్న గారికి విజ్ఞప్తులు సమర్పించారు. లచ్చన్న గారు తమ సమాధానంలో పైవిధంగా చెప్పారు.

పార్వతీపురంలో సబ్‌కోర్టు

ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఆగస్టు 8: పార్వతీపురంలో సబ్‌కోర్టు ఏర్పాటు చేయించ వలసిందిగానూ, పంపుల ద్వారా మంచి నీళ్ళు సప్లయి చేయించే పథకం అమలు జరిపించ వలసిందిగానూ కోరుతూ పార్వతీపురం న్యాయవాదిసంఘం నిన్న మధ్యాహ్నం విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ లచ్చన్న, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరాజు గారలకు సన్మాన పత్రాలు సమర్పించారు.

సబ్‌కోర్టు, మంచినీటి సప్లయి పథకాల అవసరాన్ని వివరిస్తూ శ్రీయుతులు వల్లభి జోశ్యుల సాంబమూర్తి, పి. ఎస్ ప్రకాశరావుగారలు ప్రసంగించారు.

నిన్నటి పరశురామ నాయుడుగారు మంత్రి లచ్చన్న గారిని సభికులకు పరిచయం చేశారు. మంత్రి గొతు లచ్చన్న గారు తమ ప్రసంగంలో ఇట్లా అన్నారు: ఆంధ్రరాష్ట్రం అనే పసిబిడ్డను ప్రజలు, ప్రభుత్వం పరస్పరసహకారంతో పెంచి పెద్దదాన్ని చేయాలి. ముఖ్యంగా అభార్య వినోబాభావేకు ఆంధ్రప్రభుత్వం తరపున స్వాగతం చెప్పడానికి నేను ఇక్కడికి వచ్చాను. మీరంతా భూదానానికి భూములు విరాళంగా ఇచ్చి మనజిల్లా పేరు ప్రతిష్ఠలు నిలపెడతారని ఆశిస్తున్నాను. మంచి నీటి సప్లయి పథకం పార్వతీపురానికి చాలా అవసరమని నాకు తెలుసు. ఇటువంటి అవసరాలు రాష్ట్రంలో చాలా పట్టణాలకు ఉన్నవి. రెండవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రంలో కొన్ని పట్టణాలకు ఈ సౌకర్యాలు ఏర్పడగలవు.

అటుతరవాత ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణ రాజుగారు ప్రసంగిస్తూ ఇట్లా అన్నారు: ఆంధ్రలో పర్యటించే నిమిత్తం గొప్ప సంస్కరణ కర్త, మహా పురుషుడు ఆచార్య వినోబాభావే వచ్చారు. ప్రదేశ్ కాంగ్రెసు తరపున ఆయనకు స్వాగతమివ్వడానికి వచ్చాను. స్వాతంత్ర్య పోరాటంలోనూ, హరిజన సేవలోనూ హిందీభాషా ప్రచారంలోనూ రాజకీయ పరిజ్ఞానంలోనూ మిగతా రాష్ట్రాలను అధిగమించిన ఆంధ్రరాష్ట్రం భూదానోద్యమం విషయంలో కూడా ప్రథమస్థానం పొందడానికి మనమంతా కృషిచేయ్యాలి"

విజయవాడలో రవీంద్రుని జయంతి

విజయవాడ, ఆగస్టు 10: విశ్వకవి రవీంద్రుని జయంతి యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కళాశాల విద్యార్థి సంఘ అధ్యర్యంలో జరుపబడింది. విజయవాడ రేడియోస్టేషను అసిస్టెంటు డైరెక్టరు యం. యం. కె. ఆగాగారు అధ్యక్షతవహించారు. చతుర్వేదుల నరసింహశాస్త్రిగారు టాగూరు కవితను గూర్చి ప్రసంగించారు.

టాగూరు కవిత కొత్తపాతలసమన్వయం, ప్రాక్ పశ్చిమాల మధ్యన సన్నిహితత్వం చేకూర్చిందని అన్నారు. డి. వి. కృష్ణయ్య, ఐ. కె. రాయ్‌గారలుగూడా ప్రసంగించారు. విద్యార్థిసంఘ అధ్యక్షులు శ్రీ వై. ఆర్. కె. రెడ్డిగారు వందనములు సమర్పించారు. (స్వ. వి.)

ఎ. వి. ఎస్. కళాశాల భవనాల విస్తరణ

గ్రంథి పద్మరాజుగారిచే 10 వేలు విరాళం

విశాఖపట్టణము, ఆగస్టు 11: స్థానిక వర్తక ప్రముఖులు పురపాలకసంఘ ఉపాధ్యక్షులు గ్రంథి పద్మరాజుగారు, మిసెస్ ఏ. వి. యస్. కళాశాల భవనముల విస్తరణకొరకు రూ 10,000/- విరాళము ఇచ్చారు. (స్వ. వి.)

1361 వ ఫసలీ ధాన్యం ధరలు

ఆంధ్ర హైకోర్టు తీర్పు

గుంటూరు, ఆగస్టు 6: 1361 వ ఫసలీలో ప్రభుత్వానికి రైతులు ఇచ్చే ధాన్యానికి జెల్లించే డబ్బు విషయంలో మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖ 3-8-1955 వ తేదీన జారీ చేసిన 807 వ నంబరు ఉత్తరువులు చెల్లనేరవంటూ కాకినాడ న్యాయవాదులు శ్రీ లక్కరాజు సుబ్బారావు, ఎమ్. వి. శాస్త్రి గారలూ ఇంకా మరి కొందరూ పెట్టుకొన్న రెండు రిట్ దరఖాస్తులను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఉమా మహేశ్వరం గారు విచారించి, ఆ ఉత్తరువులను రద్దు చేస్తూ, దావా ఖర్చులు కూడా శ్రీ సుబ్బారావు ప్రభృతులకు ప్రభుత్వం చెల్లించాలని నిర్ణయిస్తూ తీర్పు చెప్పారు.

1361 వ ఫసలీ పంటలో 1-1-1952 వ తేదీనుంచి ప్రభుత్వానికి ఇవ్వబడిన ధాన్యం ధరను ప్రభుత్వం పెంచారు. అంతేగాని అంతకు పూర్వం ప్రభుత్వం సేకరించిన ధాన్యానికి ఈ హెచ్చింపు ధర వర్తించదన్నారు.

ఈ కేసులో దరఖాస్తుదారుల వాదన ఇట్లా ఉన్నది: 1361 వ ఫసలీలో పెద్ద పంటలో రైతులవద్ద అదనంగా వుండే ధాన్యాన్ని ప్రభుత్వానికి 31-12-1951 వ తేదీలో ఇవ్వాలని నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది. ఆ ఉత్తరువుల ప్రకారం దరఖాస్తుదారులూ ఇంకా మరికొందరు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు తమవద్ద అదనంగా ఉన్నధాన్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చారు. కాని, అతరువాత భారత ప్రభుత్వం అనుమతితో మద్రాసు ప్రభుత్వం మణుసు ఒకటంటికి ధాన్యం ధరను ఒక రూపాయి పెంచింది. ఈ విధంగా 1-1-1952 వ తేదీకి పూర్వం తమకు ధాన్యం ఇచ్చినవారికి ఒక ధర, ఆ తేదీ తరువాత ఇచ్చినవారికి మరొక ధర ఇవ్వడం అన్యాయమనీ, రాజ్యాంగంలోని 14 వ నిబంధన ప్రకారం ఆ ఉత్తరువులు చెల్లవనీ, తమకుకూడా ఈ ఎక్కువ ధర రావలసి ఉన్నదనీ దరఖాస్తుదారుల వాదన. ఆ ఉత్తరువులను రద్దు చేయవలసిందిగానూ, 1361 వ ఫసలీలో ప్రభుత్వానికి ఇవ్వబడిన ధాన్యమంతటికీ ఎక్కువ ధర ఇప్పించవలసిందిగానూ దరఖాస్తుదారులు అభ్యర్థించారు.

ప్రభుత్వానికి ధాన్యం ఇచ్చినవారి మధ్య ఇటువంటి తేడాలు పాటించడానికి తగిన కారణం కనిపించడం లేదనీ, మద్రాసురాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా విభాగాలుచేస్తూ ఇచ్చిన ఉత్తరువులు రాజ్యాంగంలోని 14 వ నిబంధనకు వ్యతిరేకమనీ న్యాయమూర్తి ఉమా మహేశ్వరంగారు నిర్ణయించారు. దరఖాస్తుదారులకు దావా ఖర్చులను మంజూరుచేస్తూ పైన వివరించబడిన ప్రభుత్వ ఉత్తరువులు చెల్లవనికూడా తీర్పు చెప్పారు.

దరఖాస్తుదారుల తరపున శ్రీ ఎమ్. ఎస్. రామచంద్రరావు, కె. బి. కృష్ణమూర్తిగారలూ ఆంధ్రప్రభుత్వం తరపున ప్రభుత్వ న్యాయవాది ఈ కేసులో వాదించారు.

గోవా ఉద్యమం: ప్రపంచప్రజల సానుభూతి

1 వ పేజీ తరువాయి

సానుభూతి చూపగలుగుతుంది. మహా అయితే ఆర్థిక ఆంక్షలను పోర్చుగల్ మీద విధిస్తుంది" అని బొంబాయి ముఖ్యమంత్రి మొరార్జీదేశాయ్ నేడు బొంబాయిలో విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

గోవా విమోచన సంఘం తెలుపు ప్రతిపాదించిన సమ్మె ఆత్మహత్యా సదృశమనీ, సానుభూతిని తెలిపేందుకు సమ్మె చేయ నక్కరలేదనీ ఆయన అన్నారు.

గోవా-పాకిస్తాన్ విమాన సర్వీసు

కరాచీ, ఆగస్టు 11: వచ్చే వారం నుంచీ గోవా-కరాచీల మధ్య విమాన సర్వీసును ప్రారంభించేందుకు ఒక పోర్చుగీస్ విమాన కంపెనీ నిశ్చయించింది. గోవాకు లిస్బన్ నుంచి ప్రయాణీకులను ఎక్కించుకుని మొదటి విమానం ఈ నెల 8 వ తేదీన ఇక్కడికి వచ్చింది. అది నిన్న గోవాకు జయలు తీరింది.

కొలంబోలో పోర్చుగీస్ ప్రతినిధి కార్యాలయం

కొలంబో, ఆగస్టు 11: ఢిల్లీలో పోర్చుగీస్ ప్రతినిధిగా ఉంటూ, భారత ప్రభుత్వపు కోరికమీద అక్కడనుంచి వెళ్ళిపోయిన పోర్చుగీస్ ప్రతినిధి డా॥ అల్వారోలాబారిస్టో నేడు కొలంబో చేరుకున్నారు. భారత, సింహళీలు కండింటికీ తానే పోర్చుగీస్ ప్రతినిధి కావటం వల్ల, ప్రస్తుతానికి తాను కొలంబోలోనే కార్యాలయాన్ని నెలకొల్ప బోతున్నానని ఆయన తెలియజేశారు.

వేనాడులో ప్రసూతి కేంద్రం

సూళూరుపేట తాలూకా లంకగ్రామం

ప్రభుత్వం శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి

తడ, ఆగస్టు 10: మొన్న 8 వ వేనాడు గ్రామములో ప్రసూతి కేంద్ర మొకటి నెలకొల్పబడినది. ఆంధ్రరాష్ట్ర సంఘ సంక్షేమశాఖ డైరెక్టరు ప్రభాకర రావు నాయుడుగారు ఈ కేంద్రమునకు ప్రారంభోత్సవము జరిపారు.

నెల్లూరు జిల్లాలోని ఫులిఘాటు సరస్సునందలి శ్రీహరికోట, ఇరకం, వేనాడు అను 8 ద్వీపములలోను వేనాడు ఒకటి. ఈ గ్రామము సుమారు 8 మైళ్లి చదరం. జనాభా 2000.

చుట్టుప్రక్కలనున్న శ్రీహరికోట, ఇరకం, వాటంబేళు, తడ, సూళూరుపేట మున్నగు గ్రామములనుంచి సుమారు 4 వేలమంది ఈ ప్రారంభోత్సవములో పాల్గొన్నారు.

శ్రీ మాణిక్యమువలి గ్రామస్తుల తరపున అతిథుల నాహ్వానించారు.

సభా ప్రారంభము సకు మొదట జాతీయ పతాకోత్సవము జరిగింది. అదిచాలఅపురూపముగావున్నది ఒకటోటు పేల్చగా, అందులోనుండి పతాకము విప్పుకొని, ఆకాశవీధిలో ఎగురసాగినది: ఈ దృశ్యము చూచుటకు చాల చక్కగా వుండినది. సూళూరుపేట మహమ్మదీయ సోదరుడొకడు దీనిని ఈ సందర్భమునకుగాను ప్రత్యేకముగా తయారు చేశాడు. ఈ జాతీయపతాకము వినువీధిలో కంటబడగానే, ప్రజలు హర్షధ్వానాలు మిన్నుముట్టినవి.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ ఈ వేణుగోపాల రెడ్డిగారు (ఆంధ్రరాష్ట్ర దక్షిణ పరిహద్దు సంఘాధ్యక్షులు) మాట్లాడుచూ ఈ క్రిందివిధముగా చెప్పారు.

"వేనాడుగ్రామము చాల వెనుకబడిన ప్రాంతములలో నొకటి. సరియైన విద్యా సౌకర్యములేదు, వైద్య సౌకర్యమసలేలేదు. రాకపోకల సౌకర్యములు లేక ప్రజలు అనేక యిక్కట్లకు లోనగుచున్నారు. ఉప్పుకొరటాలచేత తఱచు పైర్లు నష్టమగుచున్నవి. సూళూరుపేట తాలూకాలోని మొత్తము 9 లక్షల ప్రభుత్వ ఆదాయములోను 4½ లక్షలు ఈ మూడు ద్వీపములనుండియే వచ్చుచున్నది. కాని ఈ గ్రామములకు ప్రభుత్వము ఎట్టి సౌకర్యములను కలిగించుట లేదు. వరదగట్లను నిర్మించి రవాణా సౌకర్యములను కలిగించినట్లయితే ఇచ్చట ప్రభుత్వ ఆదాయము ఇనుమడించగలదు. ప్రస్తుత శ్రీ హరికోటలోని ఆస్పత్రిని ప్రభుత్వ ఆస్పత్రిగామార్చి అచ్చటి రూరల్ డిస్పెన్సరీని వేనాడుకు మార్చినట్లయితే ప్రజలకు ఎంతయో సహాయకారి కాగలదు. ఈ గ్రామమునందలి లోయర్ ఎలిమెంటరీ స్కూలును హైయరు ఎలిమెంటరీ స్కూలుగా మార్చి హరిజన, వెనుకబడిన జాతుల బాలురకు ఉచిత మధ్యాహ్నపు భోజనమును సరఫరాచేయుట చాల అవసరము. ప్రజల ఇక్కట్లను గమనించి ఈ ప్రసూతి కేంద్రాని నెలకొల్పుటకు అవకాశాన్ని కల్పించిన ఆంధ్ర మహిళా సంక్షేమ సంఘము వారికి నా ధన్యవాదాలు.

ప్రారంభోత్సవమును జరుపుచు శ్రీ ప్రభాకరరావు నాయుడుగారు ఈ విధముగా చెప్పిరి: వెనుకబడిన ప్రాంతములో ప్రసూతి కేంద్ర ప్రారంభోత్సవము ద్వారా ఇచ్చటి పరిస్థితులను ముఖాముఖిగా చూడగల అవకాశము నాకు కలిగినది. ప్రభుత్వము చేయుగల ఏ పనికైనను ప్రజల తోడ్పాటు అవసరము. ప్రజలు ఉత్సాహముతో ముందుకు వచ్చినవారికే తమకు కావలసిన సౌకర్యములను తప్పక పొందగలరు. ఈ కుగ్రామములో రవాణా ఇబ్బందులను లెక్కచేయక ఇన్ని వేలమంది ప్రజలు ఈ ప్రారంభోత్సవములో పాల్గొనుటయే ప్రజల ఉత్సాహమును తెలుపుచున్నది."

ఈ సందర్భమున సూళూరుపేట తాలూకాలోని వెనుకబడిన ప్రాంతములలో నేర్పాటు చేయబడిన ఆరు ప్రసూతి కేంద్రములకును రు. 800 తమ దిస్ క్రిసమరీ గ్రాంటునుండి మంజూరు చేయుచూ డైరెక్టరుగారు ప్రకటించిరి.

కన్వీనరు శ్రీ మతి కామేశ్వరమ్మగారు ఆంధ్ర మహిళ ఫిల్‌షేర్ ఆఫీసరు (మహిళా శాఖ) శ్రీ మతి హైమవతమ్మ శ్రీ రామలింగారెడ్డి శ్రీ సుబ్బారావు శ్రీ రాఘవరావు శ్రీ రాజా నెంగలి శ్రీ కన్నయ్య నాయుడుగార్లు ఇంకను అనేకులు మాట్లాడిరి.

అనంతరము మద్రాసు బాలానంద సంఘ బాలికలు నృత్యే, గాన, నాటక ప్రదర్శనములను జరిపిరి. ఇందులో మాస్టరు కుందు మున్నగువారు పాల్గొనిరి.

ప్రసూతి కేంద్రప్రారంభోత్సవాన్ని జయప్రదముగా నడిపించుటకు కారకులైన శ్రీ జగన్నాథరెడ్డి, శ్రీ కాము మొదలి, విశ్వనాథమొదలి, దొరస్వామి మొదలి, జిల్లా దొరసామిమొదలి, వినాయక మొదలి, వేణు మొదలి, సుద్దుకృష్ణ నాయుడు మున్నగువారి కృషికి ధన్యవాదము లర్పింపబడెను. శ్రీమతి లీల వందనోపచారముతో సభ ముగిసెను.

వచ్చిన అతిథులందరికి శ్రీ వేణుగోపాలరెడ్డిగారున్ను గ్రామస్థులున్ను తగు రీతిగా సత్కరించిరి.

దేశీయ నౌకలన్నిటిలోనూ భారతీయ సిబ్బందే నియామకం

మూడేళ్లలో సాధ్యపడుతుందని కేంద్ర మంత్రి ఆశ

న్యూఢిల్లీ, ఆగస్టు 12: మూడు సంవత్సరాలల్లో భారతీయ కోస్తా వ్యాపార నౌకలన్నిటిలోనూ, విదేశ వ్యాపారం చేసే భారతీయ నౌకల్లోనూ పూర్తిగా భారతీయ సిబ్బందిని ఏర్పాటు చేయటం సాధ్యపడవచ్చునని రవాణా శాఖ ఉపమంత్రి అలగేషన్ నేడు లోక్ సభలో ప్రొ॥ హీరేన్ ముఖర్జీ ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

ప్రస్తుతం భారతీయ కోస్తా నౌకల్లో 18 మంది విదేశీయులు మాస్టర్లుగాను, ముగ్గురు చీఫ్ ఆఫీసర్లుగానూ, విదేశ వ్యాపార నౌకల్లో 67 మంది విదేశీయులు మాస్టర్లుగానూ, 25 మంది చీఫ్ ఆఫీసర్లుగానూ పని చేస్తున్నారు.

రైలు పెట్టెల సప్లయి: పాకిస్థాను విశ్వామిత్ర నీతి

ఈనెల 28 ప్రయాణీక రైలు పెట్టెలను-లోపల అమర్చలేమో లేకుండా కేవలం పెట్టెలను-పాకిస్థానుకు భారత ప్రభుత్వం సప్లయి చేస్తున్నదని అలగేశన్ పెల్లడించారు.

భారత దేశం విదేశాల నుంచి తెప్పించుకుంటుండాగా, మనం ఇవ్వటం దేనికని మళ్లా ప్రశ్నరాగా, దేశం విభజన సందర్భంలో 76 బ్రాడ్ గేజ్ ప్రయాణీక పెట్టెలను పాకిస్థానుకు ఇవ్వవలసి వచ్చిందనీ, వాటినే పాకిస్థాని అప్పుడు తీసుకోకుండా ఇప్పుడు కనీసం 28 పెట్టెలనయినా ఇవ్వవలసిందిగా కోరిందనీ అయన వివరించారు.

ఒక్కొక్క పెట్టె ఖరీదు 45521 రూపాయలు.

రైల్వే పుస్తకశాలల్లో పోవియట్ సారస్వతం అమ్మకంపై నిషేధమేమీ లేదని అలగేశన్ మరొక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

బర్మా బియ్యం కొనుగోలు

బర్మా బియ్యాన్ని భారతప్రభుత్వం మితిమీరి కొంటుందన్న భయం అనవసరమని ఆహారమంత్రి అజిత్ ప్రసాద్ జైన్ హరిశ్చంద్రహెడాగారి ప్రశ్నకు జవాబిస్తూ సెల్లడించారు. బర్మా అమ్ముతామని చెప్పినంతే మాత్రాన మనం కొంటున్నట్లు కాదని ఆయన అన్నారు.

ఇంతకుముందు ఎం. వి. కృష్ణప్ప గారొక ప్రశ్నకు జవాబిస్తూ వేళావపరాలను చూడకుండా బియ్యం ఎగుమతులనుకూడా అనుమతించేదిలేదని, వచ్చే నెలలో బియ్యం ఎగుమతి సమస్యపై పునఃపరిశీలన జరుగుతుందనీ తెలియజేశారు.

శృంగేరీ మఠాధిపతి భూదానం

బెంగుళూరు, ఆగస్టు 11: శృంగేరీ మఠాధిపతి మైసూరు విద్యాసంస్థల కోసం శృంగేరీ తాలూకాలోని 100 ఎకరాలు దానం చేశారు. ఈ మఠాధిపతి భూదాన విద్యాదానోద్యమాలకు తమ ఆశీర్వచనా లందజేశారని కూడా తెలుస్తున్నది.

విజయవాడలో 5 దుక్కులవాన

కృష్ణానదిలో ఏడున్నర అడుగుల నీరు

విజయవాడ, ఆగస్టు 12: విజయవాడ పరిసర ప్రాంతాలలో నిన్న మధ్యాహ్నానంచి చలిగాలి వీస్తున్నది. నిన్న మధ్యాహ్నమునుంచి ఈవేళ ఉదయం 6 గంటలవరకూ 2.5 అంగుళాలు అంటే 5 దుక్కులవాన కురిసింది. ఆకాశం ఇంకా మేఘావృతంగా ఉన్నది కృష్ణలో ఆనకట్టపైన ఈవేళ 7.4 అడుగుల నీళ్లున్నవి.

వర్షసూచన

మదరాసు, ఆగస్టు 12: ఆంధ్రకోస్తాలో పశ్చిమజిల్లాలో విస్తారంగాను అక్కడక్కడ విశేషంగాను వర్షం పడ్డది. కడపలో 8 దుక్కులు, గన్నవరంలో 6 దుక్కులు, కాకినాడ బందరులలో చెరో 2 దుక్కులు, మదరాసులో రెండు దుక్కులవాన కురిసింది.

ఆంధ్ర కోస్తాయందును కడప, కర్నూలు-చిత్తూరు అనంతపూరు జిల్లాలలోను 14 వ తేదీ ఉదయంలోగా జల్లులుబడే సూచనలు కనబడుచున్నవి.

ఎండవేడిమి

కేంద్రం	అత్యధికోష్ణం డిగ్రీలు	అల్పోష్ణం డిగ్రీలు
కళింగపట్నం	90	77
గన్నవరం	91	75
కాకినాడ	94	71
బందరు	86	74
నెల్లూరు	87	75
ఒంగోలు	96	77
రెంటచింతల	96	—
విశాఖపట్నం	95	78
అనంతపూరు	89	73
ఆరోగ్యవరం	88	66
కడప	90	74
కర్నూలు	89	74
హైదరాబాదు	85	70
మదరాసు	86	74
చెంగుపూరు	79	67
బళ్లారి	88	78
న్యూఢిల్లీ	87	78

వ్యాధులకు అణు చికిత్స

భారతీయుని నాయకత్వాన పరిశీలన

జెనీవా, ఆగస్టు 12: వ్యాధులను గుర్తించడం, వాటిని పరిశీలించడంలో రేడియో ఐసోటోపులు ఇవ్వగల సహాయాన్ని గురించి జరుపబడే పరిశీలనలకు భారత అణుశక్తి శాఖ వృక్ష, జంతు శాస్త్ర, వైద్య సలహా సంఘ అధ్యక్షుడు ప్రణ పరిశోధనా కేంద్ర డైరెక్టరు శ్రీ కె. వి. ఆర్. ఖనోల్కర్ అధ్వర్యం వహిస్తారు.

రేడియో ధార్మిక పదార్థాల సహాయంతో వైద్యరంగంలో వచ్చే కొద్ది సంవత్సరాలలో సాధించగల అభివృద్ధిని గురించి నేడు వివిధ దేశాల ప్రముఖ వైద్యుల సమావేశంలో ఈ నిర్ణయం చేశారు. శాంతికోసం అణుశక్తి గురించి జరుగుతున్న చర్చలలో నేటి సమావేశం అయిదవది.

బ్రిటను, అమెరికా, రష్యా, ఫ్రాన్సు, కెనడా, బ్రెజిల్, రుమేనియాల శాస్త్రజ్ఞులు తమ పరిశోధనల ఫలితాలను తెలియజేస్తారు.

బ్రిటిష్ అణు పరిశోధన కేంద్రం

హార్వెల్‌లోని బ్రిటిష్ అణుశక్తిపరిశోధనా సంస్థను సందర్శించవలసినదిగా పంపిన ఆహ్వానాన్ని కమ్యూనిస్టుదేశాలకు చెందిన 80 మంది శాస్త్రజ్ఞులు అంగీకరించారు. వీరు యీనెల 24 న ఆకేంద్రాన్ని సందర్శిస్తారని బ్రిటిష్ ప్రతినిధి ఒకరు చెప్పారు. మొత్తం అన్ని దే

విశాఖపట్నంలో క్షయ చికిత్సా శిక్షణ కేంద్రం

భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు వైద్యశాఖ డైరెక్టర్ ప్రకటన

కర్నూలు, ఆగస్టు 12: ప్రపంచ ఆరోగ్యసంస్థద్వారా లభించే ధనసహాయంతో విశాఖపట్టణంలో ఒక క్షయ వ్యాధిచికిత్స శిక్షణకేంద్రం నెలకొల్పవలసిందిగా ఆంధ్రప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరినదని, ఆంధ్రప్రభుత్వ వైద్యశాఖల డైరెక్టరు డా॥ మేజర్ ఎన్. రావుగారు నిన్న సాయంత్రం విలేకరుల్ని సమావేశంలో చెప్పారు.

క్షయవ్యాధి - ప్రజల కర్తవ్యము అనే విషయంపై ప్రసంగిస్తూ ఆయన ఇంకా యిలా చెప్పారు.

"క్షయవ్యాధి, విశ్వవ్యాప్తముగా ఉన్న వ్యాధులలో ఒకటి. ఇది యితర అంటువ్యాధులలో ప్రబలముగఉంటూ, యిప్పుడు పల్లెలకుకూడా శీఘ్రముగా వ్యాపిస్తున్నది. అందువల్ల, యితర సేవలతో యీ వ్యాధినిర్మూలనకు జరుగుతున్న కృషిని మనము కూడా గమనించు టవలసిన అవసరము. ఈ వ్యాధి నిరోధించదగ్గవ్యాధి అని, యిప్పుడు కొంత మందికు చెప్పగలుగుతున్నాము.

పుష్టిఅయిన ఆహారము, పరిశుభ్రమైన వాతావరణము కల్పించగలిగితే, యీ వ్యాధిని చాలావరకూ నిరోధించవచ్చు. నిరోధక కార్యక్రమంలో బి.సి.జి. టీకాలకు చాలా ప్రాముఖ్యము ఉన్నది. ఈ విషయముపై యిటీవల వారాంతపు శిక్షణాలు జరుగుతున్న సంగతి మీకు తెలిసినదే. ప్రధాన రాజగోపాలాచారి గారు పూర్తిగా దీనికి వ్యతిరేకంగా మారిపోయినా, యీ ఉద్యమాన్ని విస్తృతపరచడానికి ప్రతిజ్ఞలంగా ఉన్నారు. మొత్తమ్మీద యీ టీకాల ఉపయోగాన్ని అందరూ స్థూలముగా అంగీకరించారు. ఆంధ్రరాష్ట్రములో సాలీనా 35 వేల మంది మరణిస్తున్నారు. 8 లక్షల మంది రోగులున్నారు. 2½ లక్షల మంది క్షయానికి బి. సి. జి. టీకాలు వేయడం జరిగినది. ఇందువల్ల విపరీతమైన లాభం కలిగినట్లు ఒక్క శీఘ్రాదు కూడా కూడా లేదు. తర్వాత చికిత్స పొందినవారు తేరుకొనుటకు సౌకర్యాలు కల్పించడం చాలా అవసరం. నిర్బంధపొంది కాలములో ధన సహాయము కూడా యివ్వవలసి ఉంటుంది. ఇందుకు అధికారసంస్థల, ప్రజల సహకారం అవసరం. ఆర్థికపరిస్థితి బి. సి. టీకాలు ఉచితముగా యివ్వడానికి విజ్ఞప్తి. ఆరోగ్యశాఖ కార్యదర్శి బి. సి. రామాయణం రెడ్డిగారు అధ్యక్షత వహించారు. డా॥ కామనంద్రరావుగారి వందనాలతో సభముగిసింది.

ప్రజాశ్రేయోకల మంత్రి

కర్నూలు, ఆగస్టు 11: ప్రజాశ్రేయోకల మంత్రి కళా వెంకటరావుగారు, 18 వ తేదీ ఉదయం 9.30 గంటలకు రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జయలక్ష్మీపురి మధ్యాహ్నం 1 గం॥ లకు గుంటూరు వెడతారు. గుంటూరు నుంచి 4-45 గం॥ లకు బయలుదేరి 6-30 కు విజయవాడ చేరుకుంటారు. అక్కడి నుంచి రాత్రి 7 గం॥ లకు బయలుదేరి 10 గం॥ లకు తిరుపతి చేరుకొంటారు.

19 వ తేదీ ఉదయం ఏలూరు నుంచి బయలుదేరి సాయంత్రానికి నెల్లూరు చేరుతారు. 19, 20 తేదీలలో అక్కడ రాష్ట్రపతి రాక సందర్భంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. 21, 22 23, తేదీలలో శాసన సభ నిబంధనల సంఘ సమావేశాలకుహాజరౌతారు. కింగ్ జార్జి ఆస్పత్రి, వైద్యకళాశాల సందర్శిస్తారు. 24 వ నెల్లూరు నుంచి బాగపూరు వెడతారు. 25, 26, 27, అక్కడ రాజభవనంలో ఉంటారు. 28 వ బాగపూరు నుంచి బయలుదేరి 29 వ ఢిల్లీ చేరుకొంటారు. ఆగస్టు 30, 31, సెప్టెం 1 తేదీలలో ఢిల్లీ ప్లానింగ కమీషన్‌తో చర్చిస్తారు. సెప్టెంబరు, 2, 3 తేదీలలో అఖిలభారత కాంగ్రెసు సంఘం సమావేశంలో పాల్గొంటారు. 4 వ తేదీన అక్కడినుంచి బయలుదేరి 5 వ తేదీ, మధ్యాహ్నం కర్నూలుకు తిరిగి వస్తారు.

ప్రతిపండే భూమి విస్తీర్ణం పెరుగుదల

కర్నూలు, ఆగస్టు 11: ఆంధ్రరాష్ట్రంలో 1954-55 సంవత్సరంలో గుంటూరు 7,10,600 ఎకరాల భూమిలో ప్రతిపంటలు పండించారు. క్రితం సంవత్సరం 6,87,300 ఎకరాలలో ప్రతి పండించబడింది. ప్రతిపంట భూవిస్తీర్ణం పెరగడానికి, ముఖ్యకారణం కాలమానపరిస్థితులు బాగా ఉండడమేనని తెలుస్తున్నది.

పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో ప్రతిరుపు ఎంత భూమిలో వేశారో, యీ సంవత్సరం అంతే. విశాఖపట్నం, తూర్పు గోదావరి, గుంటూరుజిల్లాలుమినహా తతిమ్మా జిల్లాలలో, ప్రతిపంట భూవిస్తీర్ణం పెరిగింది. ఈ మూడు జిల్లాలలోను ప్రతి విరపడం చాలాచోట్ల ప్రారంభమైంది. వర్షాలు సరిగాలేక నెల్లూరు, కర్నూలు, అనంతపురంజిల్లాలలో పంట పరిస్థితి మెరుగుకు తగ్గిందట.

మొత్తం 87,892 చోట్ల పండుతుంది అంటే.

వరంగల్లు కాంగ్రెస్ కార్యకర్తపై చర్య

అవిధేయత ఫలితం

హైదరాబాద్, ఆగస్టు 11: 'అవిధేయతగా' వ్యవహరించినందుకు గాను వరంగల్లు ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త చంద్రమౌళీశ్వరరావుగారిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కె. వి. పరసింగరావుగారు కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వంనుంచి తాత్కాలికంగా తొలగించినట్లు తెలిసింది.

ఇటీవల జరిగిన అజాంజాహీ మిల్లు పనివారలసంఘం అధ్యక్షుని ఎన్నికలో జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అభ్యర్థితో చంద్రమౌళీశ్వరరావుగారు పోటీచేసి ఓడిపోయినారు. జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అభ్యర్థితో పోటీ చెయ్యడమంటే క్రమశిక్షణ విరుద్ధంగా వ్యవహరించినట్లవుతుంది కనుక పోటీనుంచి విరమించుకోవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసు అంతరుముందు చంద్రమౌళీశ్వరరావుగారిని ఆదేశించింది. కాని, ఆ ఆదేశాన్ని ఆయన పెడచెవిన పెట్టారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా చంద్రమౌళీశ్వరరావుగారిని బలపరుస్తూ ప్రచారం చేసినందుకుగాను "మిమ్మల్ని ప్రాథమిక సభ్యత్వంనుంచి యెందుకు తొలగించరాదో చెప్పమని" కోరుతూ వరంగల్లు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు టి. హయగ్రీవాచారిగారితో సహా మరి ఏడుగురు కాంగ్రెసు కార్యకర్తలకు కూడా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తాఖీదులు పంపించారు.

ఒంగోలు జాతి పశువుల అభివృద్ధి

డైరెక్టరు విజ్ఞప్తి

నెల్లూరు, ఆగస్టు 9: స్థానిక పశువైద్యశాలకు విరాళమిచ్చిన ప్రధాన దాతల చిత్రాలను ఆంధ్ర ప్రభుత్వం పశుసంపదాభివృద్ధిశాఖ డైరెక్టరు మేజర్ టి. మురారిగారి చేతి మీద పాయం కాలం ఆకేంద్రంలో ఆవిష్కరించారు. ఒంగోలు, గూపాడు, పుంగనూరి జాతి పశువుల అభివృద్ధి విషయమై శ్రద్ధ వహించవలసిందిగా ఆ సందర్భంలో జరిగిన వ్యవసాయదారుల సభలో మేజర్ మురారి విజ్ఞప్తిచేశారు. ఆయన ఇంకా ఇట్లా అన్నారు: రైతుల విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని వారి అవసరాలకు అనుగుణంగా రెండవ పంచవర్ష ప్రణాళికలో పశుగణాభివృద్ధి పథకాలను తయారుచేయడం జరిగింది. ఇక ప్రభుత్వంలో సహకరించి ప్రణాళికను జయప్రదం చేయవలసిన బాధ్యత రైతులది. రైతులు సహకరిస్తే రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి ఆంధ్రరాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందగలదు.

ఆ తరువాత ప్రధాన దాతల చిత్రాలను శ్రీమతి మురారి ఆవిష్కరించారు. ఈ కేంద్రం నెలకొల్పించే విషయంలో ఇక్కడి ప్రజలు వహించిన శ్రద్ధాసక్తులకు ఆమె ప్రశంసించారు. పి. వి. పున్నయ్యగారి కృతజ్ఞతాభివందనలతో సభముగిసింది. కేంద్రంలో పశువులను శ్రీ మురారి చూచారు.

డాక్టర్ భాభాకు అణుశక్తి గ్రంథావళి

జెనీవా, ఆగస్టు 10: శాంతియుత కార్యాలకు అణుశక్తి వినియోగాన్ని గురించి ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన సమావేశానికి వచ్చిన అధికార ప్రతినిధులు ప్రతివారికీ, శాంతియుత కార్యాలకు అణుశక్తి వినియోగాన్ని గురించిన ఎనిమిది గ్రంథాలు గల గ్రంథావళిని అమెరికా బహూకరించింది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన హోమీ భాభాకు, సమావేశపు సెక్రటరీ జనరల్‌కు, ఆరుమంది ఉపాధ్యక్షులకు మొట్టమొదటి గ్రంథాలు బహూకరించబడినాయి. ఈ సమావేశానికి వచ్చిన అమెరికా ప్రతినిధివర్గపు అధ్యక్షుడు లెవిస్ స్ట్రాస్ ఈ గ్రంథాలను భాభాకు బహూకరించారు.

ఐక్యరాజ్యసమితి అధ్యక్షులు రాల్ఫ్ బంచ్ (అమెరికా), ఇల్యా చెరెంకోవ్ (సోవియెట్ యూనియన్) ప్రస్తుతం ఇక్కడ వున్నారు. వీరికి కూడా ఈ గ్రంథాలు బహూకరించబడినాయి.

21 మంది పైంచి సైనికుల మరణం

అల్జీర్స్, ఆగస్టు 11: సహారా ప్రాంతంలో విద్రోహులతో జరిగిన పోరాటంలో 21 మంది ఫ్రెంచి సైనికులు మరణించారు. విద్రోహుల మరణ సంఖ్య ఇంతకంటె ఎక్కువగా నేకండవచ్చునని భావింపబడుతుంది.

గోవాపై సత్యాగ్రహుల ముట్టడికి సన్నాహాలు

1 వ పేజీ తరువాయి

గురించి విమోచన సంఘసభ్యుడు నాథ్ పాయ్ ఈవిధంగా వివరించారు:

"ఈ ఆగస్టు 15 ముందూ వెనుకా, నాలుగురోజులపాటు మొత్తం కనీసం 84 వేల విస్తర్లు లేస్తవని అంచనా వేసుకున్నాము. ఆహారధాన్యాలు, సరకులు అప్పటికే సరిహద్దు శిబిరాలకు చేర్చబడ్డవి. ఈ ఉద్యమం తమ సొంత పనిగా భావిస్తున్న సరిహద్దుప్రాంత ప్రజలు నూరు బస్తాల ధాన్యం విరాళం ఇచ్చారు. ప్రాంతీయ ప్రజలు అమితోత్సాహంతో తోడ్పడుతున్నారు. విద్యార్థులు యువజనులు సత్యాగ్రహం చెయ్యటానికి వస్తున్నారు. విద్యార్థినులు, స్త్రీలు శిబిరాల్లో వంటచేసి పెట్టేందుకు వస్తున్నారు.

ప్రాంతీయ ప్రజల ఉత్సాహాన్ని వెల్లడించే అంశం మరొకటి ఉన్నది. బెల్గాంపట్టణ పాకీవాళ్ళు 121 రూపాయల విరాళాన్ని విమోచన నిధికి ఇచ్చారు."

కర్నాటక పి. ఎస్. పి. సత్యాగ్రహదళ నాయకుడు చన్నప్పవారి నిన్న సాయంత్రం కొయ్యార్ సరిహద్దులదగ్గర బయటికి గెంటబడ్డారు. ఆయన జట్టు 50 మంది అంతకుముందే గెంటివేయబడ్డారు.

ఆంధ్ర సత్యాగ్రహులు

విజయవాడ, ఆగస్టు 11: గోవా విమోచన సత్యాగ్రహంలో పాల్గొనేందుకు విజయవాడ పట్టణ కమ్యూనిస్టు పార్టీ 27 మంది సత్యాగ్రహులను పంపటానికి నిశ్చయించింది. ఈ జట్టు రేపు గోవా సరిహద్దులకు బయలుదేరుతుంది.

కేరళనుంచి 5 వ సత్యాగ్రహదళం-8 మంది కమ్యూనిస్టులు నేటి సాయంత్రం తిరుచూరునుంచి రైల్లో బెల్గాంకు బయలుదేరారు. వానితోపాటు 5 గురు కాలేజివిద్యార్థి దళంకూడా బయలుదేరింది. తిరుకొచ్చి శాసనసభ్యుడు శివరామబారతి నాయకత్వాన 5 గురితో మరొకజట్టు నేటి సాయంత్రం కోయంబత్తూరునుంచి బయలుదేరింది. మంగుళూరునుంచి 7 వ సత్యాగ్రహ జట్టు-16 మంది కమ్యూనిస్టులు—నేడు బెల్గాంకు బయలుదేరారు. రాజ్యసభ మాజీసభ్యుడు, కమ్యూనిస్టు నాయకుడూ అయిన బి. వి. కక్కిలయ్య రేపు బెల్గాం వెడతారు.

బొంబాయిలో హర్తాళ్

బొంబాయి, ఆగస్టు 11: గోవా విమోచనోద్యమంపట్ల బొంబాయి ప్రజల సానుభూతిని వెల్లడించేందుకు రేపు నగరమంతా హర్తాళ్ చేయాలని నేడు వేలకొద్ది కార్మికులు ఊరేగింపు జరిపారు. అన్ని రాజకీయ పక్షాలూ ఈ హర్తాళ్‌ను సమర్థిస్తున్నవని గోవా విమోచనసంఘం బొంబాయిశాఖ అధ్యక్షుడు నాసీర్ భరూచా కాంగార్ మైదానంలో జరిగినసభలో అన్నారు.

పి. ఎస్. పి., కమ్యూనిస్టు పార్టీ, కిసాన్ మజ్దూర్ పార్టీలకు చెందిన కార్మికనాయకులు చాలామంది ఈ సభలో ప్రసంగించారు. జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మాత్రం సమ్మెను ప్రతిఘటిస్తున్నది.

రేపటి హర్తాళ్‌లో 5 లక్షల కార్మికులు, 80 వేలమంది విద్యార్థులు, ఒక లక్షమంది గుమాస్తాలు పాల్గొనగలరని భావించబడుతున్నది. ఆజాద్ మైదానంలో రేపు గోవాకు బయలుదేరే సత్యాగ్రహులు జాతీయజండా ఎగరవేస్తారు. తరవాత బ్రహ్మాండమయిన సభజరుగుతుంది. ఉత్తర బొంబాయిలో ఉన్న పోర్చుగీస్ కౌన్సిల్ కార్యాలయం ఎదట నిరసన ప్రదర్శనలు కూడా జరుగుతవి.

'కన్సిస్తే కాల్చివేయండి'

బొంబాయి, ఆగస్టు 11: సరిహద్దుల దగ్గర ఎవరయినా తారట్లాడుతూ కనిపిస్తే తక్షణం కాల్చివెయ్యండని దమాన్‌లో పోర్చుగీస్ అధికారులు సైనికులకు ఉత్తరువులు చేశారు. సాయంకాలంనుంచి తెల్లవారేవరకూ దమాన్ ప్రాంతం అంతటా కర్ఫ్యూ ఉత్తరువునుకూడా పోర్చుగీస్ అధికారులు నేడు జారీచేశారు. 15 వ తేదీన 8 వేల మంది నిరాయుధ సత్యాగ్రహులు దమాన్‌లో ప్రవేశిస్తారని ప్రకటించటంవల్ల పోలీసర్యలు తీసుకున్నారు.

పోర్చుగీస్ యుద్ధకార్యాలయాధిపతి జనరల్ బర్నోస్ రోడ్రిగీస్ గోవా సరిహద్దుల్లో నిలపబడ్డపోర్చుగీస్ బలాలను పరిశీలించేందుకు నేడొక పోర్చుగీస్ యుద్ధనౌకలో పణజీకు వచ్చినట్లు తెలుస్తున్నది.

దమాన్ దగ్గర సైనికులకు సత్యాగ్రహులు కనిపించిన వెంటనే కాల్చవలసిందని ఉత్తరువులు చేయటమే కాక, సరిహద్దులో భారీ పిరంగులను కూడా నెలకొల్పినట్లు తెలుస్తున్నది. కాని దేవీదమాన్ విమోచనోద్యమం నుంచి తమని మరలించలేవని దమాన్ విముక్తి సమితి ప్రతినిధి ఒకరు, నేడు ఉద్ఘాటించారు.

ఉత్తర గుజరాత్ నుంచి ప్రథమ సత్యాగ్రహదళం ఈవేళ దమాన్ సరిహద్దులకు చేరుకున్నది. శిబర్‌కంఠ జిల్లా నుంచి పదిమంది, అహమదాబాద్ నుంచి 150 మంది సత్యాగ్రహులు రేపు వాపీకి వస్తున్నారు. వాపీలో ప్రధాన శిబిరం ఉంటుంది.

విజయమైనా, మరణమైనా!

సత్యాగ్రహులు విజయమైనా, మరణమా వచ్చేదాకా వెనుకంజవేసేదలేదని శపథంచేస్తారు. సత్యాగ్రహులు ఎవరూ దౌర్జన్యం చేయకుండా జాగ్రత్తతీసుకోబడుతున్నది. సత్యాగ్రహుల పూర్వాపరాలు బాగా తెలిసి, వాళ్లు హింసకు పూనుకోరన్న నమ్మకం ఉంటేనేకాని సత్యాగ్రహుల్లో చేర్చుకోవద్దని యీ ప్రాంతి సత్యాగ్రహవాయకుడు ఈశ్వర్‌లాల్ దేశాయ్ ఆదేశించారు కుయన రేపు పైత్రియాత్ర మొదలు పెడతారు.

సరిహద్దులవంట సత్యాగ్రహానికి బెల్గాం పరిసరాలలో వలెనే సర్వసన్నాహాలూ పూర్తి అవుతున్నవి. వైద్య శిబిరాలు నెలకొల్పబడుతున్నవి.

పోర్చుగీస్ సేనల ఉపసంహరణ?

అలయితే, దమాన్ సరిహద్దులవంట మూడు చోట్లలో తప్ప మిగిలిన ప్రాంతాల్లో పోర్చుగీస్ సేనలు కొంతవరకు ఉపసంహరించబడినట్లు తెలుస్తున్నది.

దమాన్ ప్రజలకు అవసరాలేవీ దొరక్క బాధపడుతున్నారనీ, సైనికులకు మాత్రం నౌకలద్వారా సప్లయిలు వస్తున్నవనీ తెలుస్తున్నది. వాపీ దమాన్‌ల మధ్య టెలిఫోన్ సంబంధాలు తిరిగి తెగిపోయినవి.

సత్యాగ్రహ నియమాలు

సత్యాగ్రహులు క్రమబద్ధంగా అహింసాయుతంగా నడుచుకోవాలని సావంత్‌వాడీనుంచి గోవా విమోచనకేంద్ర సంఘం నేడు హెచ్చరించింది. సత్యాగ్రహులు ఈ కింది నియమాలను పాటించాలని ఈ సంఘం ప్రకటించింది:

(1) విమోచనసంఘం సత్యాగ్రహులకు వారి వారసులకు ఏ విధమయిన పరిహారం ఇవ్వలేదు. (2) సత్యాగ్రహులు తమ రానుపోను ఖర్చులు తామే భరించాలి. పూనా వచ్చేవాళ్లు 15 రూపాయలు, బెల్గాం వచ్చేవాళ్లు 5 రూపాయలు అక్కడినుంచి రవాణా ఖర్చులకు ఇవ్వాలి. (3) మైనర్లు, 60 సం॥ లకు పైబడ్డవాళ్లను సత్యాగ్రహులు పోర్చుకోరు. (4) సత్యాగ్రహులు రాజకీయపార్టీలకు చెందినవాళ్లయితే స్థానికపార్టీ కార్యాలయం నుంచీ, లేకపోతే తమ ప్రాంతంలో ప్రముఖ సాంఘిక సేవకుడు దగ్గరినుంచీ, అర్హతాపత్రాలు తెచ్చుకోవాలి.

పోర్చుగీసుల 'ఎదురు సత్యాగ్రహ' నాటకం

భారత సత్యాగ్రహ సన్నాహాలను పడగొట్టేందుకు పోర్చుగీస్ వాళ్లు అనేక ఎత్తులు వేస్తున్నారు. అందులో సరికొత్తది 'ఎదురు సత్యాగ్రహం' జరపాలన్న ఉద్దేశం. తాము పోర్చుగీస్ పాలనలో సుఖంగా ఉన్నామనీ, తమను సత్యాగ్రహులతో బాధించవద్దనీ భారతీయులను కోరుతూ గోవా ప్రజల చేత భారత భూభాగంలో సత్యాగ్రహం చేయించాలని పోర్చుగీస్ వాళ్లు ఉద్దేశిస్తున్నారట. పి. ఎస్. పి. సత్యాగ్రహి చెన్నప్ప వారిగారితో ఒక పోర్చుగీస్ అధికారి ఈ విషయం తెలియజేశారట.

గోవాకు పోర్చుగీసు విదేశాంగమంత్రి రాక?

పోర్చుగీస్ విదేశాంగమంత్రి రావూల్ వెంతూరియా త్వరలోనే ప్రత్యేక విమానంలో పణజీం వస్తున్నట్లు వార్తలు వస్తున్నవి. ప్రస్తుతం గోవాలో పోలీసు అధికారిగా ఉన్న రోంబాబరులు లిస్బన్‌నుంచి కొత్త అధికారి వస్తారని తెలుస్తున్నది.

ఇదికాక 8 వేల మంది పోర్చుగీసు విదేశీ సైనికదళం ఒకటి కొత్తగా రాబోతున్నట్లు కూడా తెలుస్తున్నది.

పోర్చుగీసు కాన్సులేట్ ఎదుట ప్రదర్శనం

వివిధ యూనియన్లకు, విద్యార్థి సంఘాలకు చెందిన 2 వేలమంది నేటి ఉదయం పోర్చుగీసు కాన్సులేట్ ఎదుట 2 గంటలసేపు ప్రదర్శనం జరిపారు. పోలీసు వలయాన్ని ఛేదించుకొని ఆవరణలో ప్రవేశించి రాళ్లు విసిరారు. కిటికీ అద్దాలు పగిలిపోయాయి. తరువాత 2 బస్సులనిండా హోంగార్డులు వచ్చాక పరిస్థితి చక్కబడింది. ఐదుగురు విద్యార్థులను అరెస్టుచేశారు.

బొంబాయిలో భారీ ఎత్తున హర్తాళు

బొంబాయి, ఆగస్టు 12: గోవా విమోచక సహాయసంఘం ఇచ్చిన పిలుపునుసరించి నేడు నగరంలో జరిగిన హర్తాళువల్ల పారిశ్రామిక జీవితం ఇంచుమించు యావత్తు స్తంభించిపోయింది. మొత్తం 5 లక్షలమంది యీ హర్తాళులో పాల్గొన్నారు.

మొదటిపిలుపులో పనిచేయవలసిఉన్న 1½ లక్షమంది కార్మికులలో 100 కి 80 వంతులు కార్మికులుహాజరుకాలేదు. కొన్ని మిల్లులలో పనిలోకివచ్చి ఇతర కార్మికుల ఊరేగింపులు, అభ్యర్థనలు పాటించి తిరిగి పని మానివేసి వెళ్లిపోయారు. పట్టు మిల్లులలోని 15 వేల మంది కార్మికులు హాజరుకానందున పని ఆగిపోయింది. మూడు రైల్వే వర్క్‌షాపులలో పనిచేసే లక్షమంది కార్మికులు అవరణల్లో ప్రవేశించి తిరిగి వెళ్లిపోయినందున ఆ మూడింటిని మూసివేయవలసి వచ్చింది. తూర్పు, పశ్చిమ బొంబాయిలలోని 2 లక్షలమంది ఇంజనీరింగు కార్మికులు హర్తాళిచేశారు. రేవు కార్మికులు 10 వేలమంది పనులు మానేసి ఊరేగింపు జరిపారు.

నగరంలోని విద్యార్థులు సుమారు 80 వేల మందిదాకా హాజరుకాలేదు. వీరంతా నగరంలో "క్విట్ గోవా" నినాదాలుచేస్తూ ఊరేగింపులు జరిపారు.

నగరంలో రైళ్లు, బస్సులు, ట్రాములు యథాప్రకారం నడుస్తున్నాయి. బస్సులకు, ట్రాములకు పోలీసుకాపలా ఉంచారు.

ఫోర్ట్ ప్రాంతంలో వ్యాపారసంస్థలు యథాప్రకారం పనిచేశాయి. దుకాణాలలో పనిచేసేవారు, హోటళ్లలో పనిచేసేవారు సమ్మెలో పాల్గొనలేదు.

ఈ హర్తాళును బొంబాయి ప్రభుత్వం, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు వ్యతిరేకించాయి. కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీల అధ్వర్యాన ఉన్న కార్మికసంఘాలు బలపరిచాయి.

అక్కడక్కడ చెదురుగా రాళ్లు విసరడంవంటి అల్లర్లు జరిగాయి. 12 మంది ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు అరెస్టయ్యారు.

హైద్రాబాదులో హర్తాళ్

హైద్రాబాదు, ఆగస్టు 12: గోవా విమోచనోద్యమాన్ని బలపరుస్తూ, యివ్వాళ, యీ నగరంలో హర్తాళ్ జరిగింది. దుకాణాలు, వ్యాపార సంస్థలు, అన్నిబందు చేయబడినవి. నగరంలోని ట్రేడ్ యూనియన్లు తరఫున ఏర్పడిన అఖిలపక్ష గోవా విమోచనోద్యమ సంఘం నేటరాత్రి యిచ్చిన ఆదేశం ప్రకారం యివాళ యీ హర్తాళ్ జరిగింది. కొన్ని పాఠశాలలకు, కళాశాలలకు విద్యార్థులు హాజరు కాలేదు.

పోర్చుగీస్ అకృత్యాలపట్ల వరంగల్లు సభ నిరసన

వరంగల్లు ఆగస్టు 12: ప్రశాంతంగా ఉద్యమం సాగిస్తున్న గోవా సత్యాగ్రహులపై పోర్చుగీస్ అధికారులు సాగిస్తున్న హింసాకాండను నిరసిస్తూ, గోవా స్వాతంత్ర్యోద్యమంలో అశువులంబాసిన వీరులకు భర్త్యంజలి సమర్పిస్తూ నగరకాంగ్రెసు ఆధ్వర్యాన నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన సభలో తీర్మానించారు. గోవా విమోచన దినోత్సవం సందర్భంలో జరిగిన ఈ సభకు, టి. ఎస్. మూర్తిగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. సదాశివరావు, బి. హెచ్. చంద్రమౌళీశ్వరరావు, సుధాకరరెడ్డి గారలూ ఇంకా మరికొందరూ గోవాస్వాతంత్ర్యోద్యమం గురించి ప్రసంగించారు. గోవాసత్యాగ్రహంలో పాల్గొనదలచిన ఉత్సాహవంతులైన యువకులను సమీకరించే నిమిత్తం ఒక సంఘాన్ని ఏర్పాటుచేయవలసిందిగా వెంకటరామ సరసయ్యగారు సభాధ్యక్షుణ్ణి అభ్యర్థించారు. ఈ ఉద్యమంలో మరణించిన వారిపట్ల గౌరవసూచకంగా సభ రెండు నిమిషాలు మౌనం దాలిచినుంచున్నారు. మరణించినవారి కుటుంబాలకు తమ సానుభూతి తెలియచేశారు. స్థానిక న్యాయవాదుల సంఘం కూడా గోవా విమోచనోత్సవదినం జరిపి సత్యాగ్రహులపై పోర్చుగీస్ అధికారులు జరుపుతున్న హింసాకాండను నిరసిస్తూ, ఉద్యమంలో పాల్గొంటున్న వారిని ప్రశంసిస్తూ, గోవాను భారతదేశంలో కలిపివేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

(వి. వి.)

కర్నూలులో ఉద్యోగులకు మరో 500 ఇళ్లు నిర్మాణం

--రు 36 లక్షలు మంజూరు

కర్నూలు, ఆగస్టు 12: రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులవసతి కోసం, గు, 36 లక్షల ఖర్చుతో మరో 500 ఇళ్లు నిర్మించడానికి, మంత్రిమండలి ఆర్థిక స్థాయీ సంఘం మంజూరు చేసింది. ఈ యిళ్లలో చాలామటుకు ఎ, బి, సి, తరగతి యిళ్లు అయివుంటవి.

ప్రభుత్వ సహాయ కార్యదర్శులకు తెదితర ఉన్నతోద్యోగులకు, యిళ్లు కట్టించే విషయం ప్రస్తుతానికివాయిదా పడినట్లు తెలుస్తున్నది. కొత్తగా కట్టే యిళ్లు, ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే సుమ స్తాలకు జవాన్లకు యిస్తారు.

రు. 88 లక్షల ఖర్చుతో 1606 ఎ, బి, సి, డి, తరగతి యిళ్లు ప్రభుత్వం యిదివరకే కట్టించిన విషయం పాఠకులు తెలిసినదే.

"ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు, యీ ఉదయం, స్థాయీసంఘ సమావేశానంతరం, మా ప్రతినిధితో మాట్లాడుతూ, ఉద్యోగుల కోసం 470 ఇళ్లు కట్టించడానికి ప్రభుత్వం మంజూరు చేసిందని, యిప్పటికి 980 యిళ్లు పూర్తి అయినవి. మరో వారంలో యింకో 100 ఇళ్లు పూర్తి అవుతవి, అని తెలియజేశారు.

ప్రభుత్వోద్యోగులలో వెయ్యిమంది పట్టణంలోనూ, 600 మంది డేరాలలోనూ నివసిస్తున్నారు. మదరాసునుంచి కార్యాలయాలు తరలించినా తరలించకపోయినా ముందు వీరందరికి వసతి చూపించాలి. అని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ యస్. శంభుప్రసాద్

మద్రాసు, ఆగస్టు 12: ఆంధ్రపత్రిక సంపాదకుడు శ్రీ యస్. శంభుప్రసాద్ (యం. పి.) గారు ఇవాళ రాత్రి కలకత్తా మెయిల్ లో విజయవాడ వెళ్లారు. రేపు సాయంత్రం ఎక్స్‌ప్రెస్ లో అక్కడ్నుంచి ఢిల్లీ వెళ్తారు.

వైద్య కళాశాలల్లో ప్రవేశార్హత

హైకోర్టులో మరో 'రిట్' దరఖాస్తు

గుంటూరు, ఆగస్టు 11: రాష్ట్రంలోని వైద్యకళాశాలల్లో చదువుకోనే యోగ్యత గల విద్యార్థుల జాబితా సందర్భంలో హైకోర్టులో మరో 'రిట్' దరఖాస్తు దాఖలయింది. కుమారి వి. మారుతిగారు పెట్టుకున్న "రిట్ ఆఫ్ మండామస్" దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి ఎన్. డి. కృష్ణారావుగారు ఈవేళ దాఖలు చేసుకొని వైద్యకళాశాలల్లో ఒక్కసీటు ఫలితం ప్రకటించవద్దని తాత్కాలికంగా ఉత్తరువులు ఇచ్చారు.

విద్యార్థులు ఏ మండలానికి చెందారనే విషయానికి ప్రాముఖ్యం ఇవ్వకుండా తన దరఖాస్తును పరిశీలించాలనీ, వైద్యకళాశాలల ప్రవేశ నిబంధనలలోని 7 వ నిబంధన నిర్దేశిస్తున్న వయస్సు కంటే తక్కువ వయస్సు అభ్యర్థులు పెట్టుకొన్న దరఖాస్తులను తోసివేసి తన దరఖాస్తును పరిశీలించాలనీ కుమారి మారుతి ఈ దరఖాస్తులో కోరింది. ఆ విధంగా ఆంధ్రప్రభుత్వ ఆరోగ్య శాఖ కార్యదర్శినీ, విశాఖపట్టణంలోని ఆంధ్ర వైద్యకళాశాల ప్రిన్సిపాలునూ, విద్యార్థులను నిర్ణయించే సంఘం అధ్యక్షుణ్ణీ ఆదేశిస్తూ 'రిట్ ఆఫ్ మండామస్' ఉత్తరువులు జారీచేయించవలసిందిగా కూడా ఆమె అభ్యర్థించారు.

ఆ దరఖాస్తు వివరాలివి: రాష్ట్రంలోని వైద్యకళాశాలల్లో ఒకదానిలో విద్య నేర్చుకొనడానికి ప్రవేశమిప్పించవలసిందిగా కుమారి మారుతి దరఖాస్తు పెట్టుకొన్నది. ఇంటర్మీడియెట్ పరీక్షలలో గ్రూప్‌లో ఆమెకు నూటికి 56 మార్కులు వచ్చినవి, వైద్యకళాశాలల్లో చేరి విద్యాభ్యాసం చేయవలసిన విద్యార్థులను నిర్ణయించే సంఘం ఆమెను స్వయంగా వచ్చి కలుసుకొని మాట్లాడమని కోరారు. ఆమె అట్లాగే వెళ్లింది. ఆ తరువాత ప్రకటించబడిన జాబితాలో ఆమె పేరు లేదు. విశాఖపట్టణం, శ్రీకాకుళంజిల్లాలనుంచి దరఖాస్తులు పెట్టుకొన్న అభ్యర్థులలో తిక్కువ మార్కులు వచ్చినవారికి కూడా వైద్యకళాశాలల్లో విద్యాభ్యాసానికి ప్రవేశానుమతి ఇచ్చారని ఆమె వాదన. జన్మస్థలాన్నిబట్టి ఈ విధంగా అభ్యర్థుల మధ్య తారతమ్య లేడాలు పాటించడం రాజ్యాంగంలోని 14, 15 నిబంధనలకు వ్యతిరేకం. వైద్యకళాశాలల్లో ప్రవేశానుమతి నిబంధనలను ప్రకటించారు. ఆ నిబంధనలలోని 7 వ నిబంధన ప్రకారం 1988 జూలై మొదటితేదీ తరువాత జన్మించినవారు దరఖాస్తు పెట్టుకోనరాదు. ఆ

భూముల అక్రమ ఆక్రమణ

చీరాల సబ్ మేజస్ట్రేట్ తీర్పు

చీరాల, ఆగస్టు 9: కొమరిపరిపాలెం గ్రామంలోని 747 వ సర్వే నంబరు భూమిలో అక్రమంగా ప్రవేశించారనే నేరానికిగాను క్రమతి కొత్తపల్లి రామమ్మకూ మరి 18 గురికి ఇండియన్ పీనల్ కోడ్ 143,47 సెక్షన్ కింద తలా మూడేసి నెలల కఠినశిక్ష విధిస్తూ (మొత్తం 6 నెలలు) చీరాల సబ్ మేజస్ట్రేట్ నిన్న తీర్పు చెప్పారు. ఒకదాని తరువాత మరొక శిక్ష ననుభవించనలసికూడా తీర్పులో ఉన్నది.

ఇదేవిధంగా అదే గ్రామంలో మరో రాజకీయ బాధితునికి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఎకరాల భూమిలో అక్రమంగా ప్రవేశించి గట్లు తెగగొట్టి నష్టం కలిగించిన నేరానికిగాను 8 మందికి ఇండియన్ పీనల్ కోడ్ 143, 426, 447 సెక్షన్ల ప్రకారం ఒక్కొక్క సెక్షన్ కింద తలా రెండేసినెలల కఠినశిక్ష విధిస్తూ చీరాల సబ్ మేజస్ట్రేట్ జె. వి. ఆంజనేయులుగారు తీర్పు చెప్పారు. ఒక్కొక్క ముద్దాయి 6 నెలల ఖైదు అనుభవించవలసి వుంటుంది.

వీటిలో మొదటికేసు గురించి ఇంకొల్లు పోలీసుల వాదన ఇది: తేనాలి తాలూకా అనంతవరం గ్రామ కొపురస్థురాలు వానంద్లి వెంకటరత్నం భార్య కోటమ్మకు (రాజకీయ బాధితురాలు) కోటపరిపాలెంలో ప్రభుత్వం భూమి ఇచ్చింది. పైన పేర్కొనబడిన 14 గురు ముద్దాయిలు 18-7-55 న ఆ భూమిలో అక్రమంగా సమావేశమై, జొరబడి, గాట్లుపేశారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున ఇద్దరు సాక్షులను విచారించారు. ముద్దాయిల తరఫున 4 గురు సాక్షులను విచారించారు.

ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువుల ప్రకారం రోంపేరు భూముల ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు ఈ భూములను రాజకీయ బాధితులకు మంజూరు చేస్తూ ఇచ్చిన ఉత్తరువులను ముద్దాయిలధిక్కరించారని సబ్ మేజస్ట్రేట్ పై విధంగా శిక్షలు విధిస్తూ తీర్పు చెప్పారు.

ఇదే విధంగా శ్రీ అలమూర్తి పురుషోత్తం అనే రాజకీయ బాధితునికి కొండపరిపాలెంలో ప్రభుత్వం ఇచ్చిన భూమిలో 18-7-55 న అక్రమంగా ప్రవేశించి గట్లను తెగగొట్టి, నష్టం కలిగించారని రెండవ కేసులో శ్రీచెలా లత్యుడు మీదనూ మరి ఏడుగురిమీద పోలీసులు నేరం ఆరోపించారు. ప్రాసిక్యూషన్ తరఫున ఇద్దరు సాక్షులనూ, ముద్దాయిల తరఫున 6 గురు సాక్షులనూ విచారించారు. ఉభయపక్షుల వాదనలూ విన్న తరువాత ఒక్కొక్క ముద్దాయికి ఆరేసి నెలల శిక్ష విధిస్తూ సబ్ మేజస్ట్రేట్ తీర్పు చెప్పారు.

ఈ రెండు కేసులలోనూ ఇంకొల్లు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు జి. బాపయ్య నాయుడుగారు ప్రాసిక్యూషన్ తరఫున బాపట్ల న్యాయవాది ఎన్. రంగారావుగారు ముద్దాయిలతరఫున వాదించారు.

చంద్రగిరి తాలూకా గ్రామాలకు విద్యుచ్ఛక్తి

కర్నూలు, ఆగస్టు 12: చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకాలోని, గోరపాడు, గానిగపెంట, పెద్దరామాపురం, మద్దినాయనపల్లి గ్రామాలతో, పరిశ్రమలకు, వ్యవసాయావసరాలకు, రు. 285 400/- ల ఖర్చుతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ప్రభుత్వం మంజూరుచేసింది.

కృష్ణా పట్నం గోదావరిజిల్లాల వాగార్థుల సాగర మహాసభ ఈ నెల 6 వ ధర్మాజీగూడెంలో జరిగింది. ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. ఆహ్వానసంఘ కార్యదర్శి ఎం. ఆర్. అప్పారావు (ఎం.ఎల్.ఎ) ఇనుగంటి పాపారావు గద్దె విష్ణుమూర్తిగారలను ఈచిత్రంలో చూడవచ్చు.



యానాం మేయరు కొమిసెట్టి పరశురాంగారు పురపాలక సంఘసభ్యులు. ఈ చిత్రంలో మేయర్ కుడివైపున ఉన్నవారు డిప్యూటీ మేయర్ ఎర్రా జగన్నాథరావుగారు. ఎడమవైపున ఉన్నవారు అసిస్టెంట్ డిప్యూటీ మేయరు బెజవాడ రామదాసుగారు.

ప్రథమ ఆంధ్రరాష్ట్ర జి. సి. ఐ. ఎం. వైద్యుల మహాసభ ఈ నెల 6 వ ఏలూరులో జరిగింది. ఆంధ్ర వైద్యశాఖ డైరెక్టరు మేజర్ కె. ఎన్. రావు సభను ప్రారంభించారు. డా॥ ఆర్. రామచంద్రమూర్తిగారు అధ్యక్షత వహించారు.

చిత్తూరు తాలూకాకు విద్యుచ్ఛక్తి

కర్నూలు, ఆగస్టు 12: చిత్తూరు తాలూకా ఆరగొండ, మరి 18 గ్రామాలలో పరిశ్రమలకు వ్యవసాయ వసరాలకు రు 1127400/-ల ఖర్చుతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసింది.

కర్నూలు, ఆగస్టు 12: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షులు డా॥ వి. ఎస్. కృష్ణా నిన్న యిక్కడ ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారిని, పట్టణంలో ఉన్న తదితర మంత్రులను కలుసుకొన్నారు.

మద్రాసు శాసనసభ ఉభయశాఖల (అసెంబ్లీ, కౌన్సిల్) సభ్యులూ అసెంబ్లీ అధ్యక్షులు కె. శివమణ్ముఖంపిళ్లైగారి గౌరవార్థం ఆగస్టు 10 వ తేదీన విందు చేశారు.

భాషా విభేదాలను మరచిపోవాలి

వివేకానంద కాలేజి ఆంధ్ర విద్యార్థులకు హితవు

మదరాసు, ఆగస్టు 12: శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నిన్న సాయంత్రం వివేకానంద కళాశాల ఆంధ్రసమితి ప్రారంభోత్సవం జరుపుతూ, విద్యార్థులు భాషా విభేదాలన్నీ మరచి పోయి, తామందరూ భారతీయులమనే భావంతో చేతిశుభ్రతయానికి కృషిచేయాలని ఉద్బోధించారు.

చెన్నపురంలో తెలుగు విద్యార్థులకు ఆవసరమైన విద్యావసతులు యిక మీద కూడా కలుగజేయబడగలవనీ, ఆంధ్రరాష్ట్రనిర్మాణానంతరం తెలుగువారు ఉనికిపుచ్చుకోవడానికి భావనకలగడానికి అవకాశములు వుండవని తామాశిస్తున్నామనికూడ శ్రీ పట్టాభిరామారావుగారు అన్నారు. విద్యార్థులు విజ్ఞాన సమపార్జనకు దీక్షతో కృషిచేసి తమ విద్యాసంస్థకు పేరుప్రతిష్ఠలను విలువెట్టాలనీ పెద్దవారైనతరువాత బాగా పనిచేసికూడాచేసి సత్పౌరులుగా కీర్తి సంపాదించటానికి ప్రయత్నించాలనీ ఆయన కోరారు.

ప్రారంభంలో కాలేజి తెలుగు ప్రొఫెసరు శ్రీ యస్. భక్తవత్సలంగారు శ్రీ పట్టాభి రామారావుగారికి అధ్యక్షులకు అతిథులకు స్వాగతం చెప్పారు.

కళ్లేర సంపాదకులు శ్రీ పందిరి మల్లికార్జునరావుగారు సభకు అధ్యక్షత వహించి విద్యార్థులు తెలుగు సారస్వతి మలో బాగా ప్రవేశము అభిరుచి సంపాదించుకొని వృద్ధిలోకి రావటానికి ప్రయత్నించాలని చెప్పారు.

తరువాత శ్రీ మాధవపెద్ది సత్యం బృందం గానకచ్చేరీ జరిగినది. సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. ఉదయశంకర్ ధన్యవాదాలు సమర్పించారు.

శారదాపాఠశాలలో చేనేత

మద్రాసు, ఆగస్టు 10: మాంబలం శ్రీ శారదా ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం మదరాసు పరిశ్రమల మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు చేనేత పరిశ్రమ శాఖకు వస్తుప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం జరిపారు. విద్యార్థులు తమ విద్యలోపాటు ఒక చేతిపని నేర్చుట మంచిదని వారు చెప్పారు.

పిల్లల గాన నృత్యప్రదర్శనములు జరిగినవి. ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యంగారు స్వాగత పత్రం చదివారు. శ్రీ యస్. భూమయ్యగారు ధన్యవాదములర్పించారు. మంగళ జాతీయ గీతములతో సమావేశం ముగిసినది.

తూర్పుకృష్ణా బుడమేటి రైతుకాంగ్రెసు

గుడివాడ, ఆగస్టు 10: తూర్పు కృష్ణాజిల్లా బుడమేటిరైతు కాంగ్రెసు ప్రతినిధులు, మొన్న 8 వ తేదీన గుడివాడలో, జిల్లారైతుకాంగ్రెసు అధ్యక్షులగు, పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై, యీ క్రిందివారి జిల్లా బుడమేటి రైతుకాంగ్రెసు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు వెరుకూరి నరసయ్య కార్యదర్శి కొప్పలి రాఘవరాజు సభ్యులు: పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డి సుంకరవెంకటేశ్వరరావు, కొవరాల భాస్కరరావు, మలిరెడ్డి పకీరు రామదాసురెడ్డి, పర్చురేని నారాయణరావు, కొలకలేటి శ్రీనివాసరావు, పిన్నమనేని వెంకటరత్నం, మాగంటి వెంకటరామదాసు, లింగం బాలశంకరరావు, మర్రివాడ రామిరెడ్డి అద్దునుల్లి శేషేశ్వరరావు, పిన్నమనేని వేణుగోపాలరావుగారలు.

బుడమేటిముంపు నివారణపథకములనుగురించి, రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞాపన సమర్పించుటకు, పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డి, వెరుకూరి నరసయ్య, పిన్నమనేని వెంకటరత్నం, మలిరెడ్డి పకీరురామదాసు, కొకరాల భాస్కరరావుగార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ఉద్యోగిపై అవినీతి ఆరోపణ కేసు

శిక్ష రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు

గుంటూరు, ఆగస్టు 10: వాలేటిలో నెల్వేల కొవలశాఖ (వాచ్-అండ్-వార్డు) సబ్ ఇన్‌స్పెక్టరు ఎ. చిరంజీవిరావుగారు కెట్టి కొన్న లక్షలను హైకోర్టు న్యాయమూర్తి చంద్రారెడ్డిగారు విచారించి ఇండియన్ పీనల్ కోడ్ 161 వ సెక్షన్ ప్రకారం చిరంజీవిరావుగారికి విధించబడిన శిక్షను రద్దుచేస్తూ ఈనెల తీర్పు చెప్పారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ కథనం మేరకు: 1952 అక్టోబరు 28 వ తేదీన వాలేటిరుసేపన్ ఆవరణలో కందులదొంగతనం జరిగింది. శ్రీ సంజీత్ రాయ్ అనే కొవలశాఖ సిపాయ్ వాటిని అపహరించినట్లు అనుమానించి కేసువల్ల అయనకు ఇబ్బంది కలగకుండా చూస్తానని చెప్పి రూ 600 లంచం ఇవ్వవలసిందిగా సంజీత్ రాయ్‌ని శ్రీ చిరంజీవిరావుగారు అడిగారు. మొదట్లో శ్రీ సంజీత్ రాయ్ అందుకు అంగీకరించకపోయినా, ఆతరువాత రూ 850 ఇవ్వడానికి ఒప్పుకొని 4-11-1952 వ తేదీన రు 80 ఇచ్చాడు. ఈలోగా శ్రీ సంజీత్ రాయ్ ప్రత్యేక పోలీసుశాఖకు ఈ విషయం ఫిర్యాదు చేశాడు. శ్రీ సంజీత్ రాయ్ రూ 170 చిరంజీవిరావుగారికి ఇస్తూండగా చిరంజీవి రావుగారిని పట్టుకొనే నిమిత్తం ప్రత్యేక పోలీసుశాఖ వ్యూహం పన్నారు. వ్యూహం ప్రకారం వారు 6-11-1952 వ తేదీన చిరంజీవిరావుగారు రికార్డులోనికెళుతూ సంజీత్ రాయ్‌ని సిబ్బు అడ్డగా ఆయన ఇచ్చాడు.

లంచం ఇవ్వమని సంజీత్ రాయ్‌ని తాను ఎప్పుడూ అడగలేదనీ, ఏదో విరోధంవల్ల ఈ అబద్ధపు కేసు బనాయించే విషయంలో ఆయన సహాయపడ్డాడనీ, ఆయనను రూ 80 ఇవ్వమని తాను అడిగడంగాని, ఆయన ఇవ్వడంగాని అసలు జరగనే జరగలేదనీ, తాను రికార్డులో సబ్ మేజస్ట్రేట్ కోర్టుకు పంపుతూండగా సంజీత్ రాయ్ అమాంతం వచ్చి నోట్లకట్టను తమమీద విసిరివేసి పోయాడనీ చిరంజీవిరావుగారి వాదన. ఈ కేసులో లోగడ విజయవాడ ప్రత్యేక జడ్జి విచారించి చిరంజీవిరావుగారికి 12 నెలల విడిశిక్షను విధించారు.

దానిమీదట ఆయన హైకోర్టులో అప్పీలుచేసుకొన్నాడు. న్యాయమూర్తి చంద్రారెడ్డిగారు కేసు విచారించి ప్రాసిక్యూషన్ సాక్ష్యమంతా అవకతవకగా ఉన్నదనీ, చిరంజీవిరావుగారు రూ 80 తీసుకున్నారనే నేరారోపణ ధృవపడలేదనీ నిర్ణయించి శిక్షను రద్దుచేస్తూ తీర్పు చెప్పారు.

చిరంజీవిరావుగారి తరఫున శ్రీ కె. వి. కృష్ణమూర్తిగారు, ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డి. మునికన్నయ్యగారలు ఈ కేసులో పని చేశారు.

అన్నిదేశాలకూ సమితిసభ్యత్వం

అమెరికా ఉపవిదేశాంగ మంత్రి హామీ

వాషింగ్టన్, ఆగస్టు 11: శాంతిని వాంఛించే దేశాలన్నిటికీ సమితి సభ్యత్వం లభించవలయడానికి తాము కృషి చేయగలమని అమెరికా ఉపవిదేశాంగ మంత్రిగా నియమితులు కావున్న ఫ్రాన్సిస్ 2, విల్‌కాక్స్ నిన్న తమ దృఢ నిశ్చయం కలిబుచ్చారు.

జాన్స్‌హాప్కిన్స్ విశ్వవిద్యాలయ అంతర్జాతీయసమస్యల పాఠశాలలో ప్రసంగిస్తూ, భద్రతాసమితిలో ఒక ఆసియా దేశానికి స్థానం ఇవ్వాలని విల్‌కాక్స్ కోరాడు. ఇండోనీషియా ప్రతినిధి సజార్‌జాంద్రో సెగారో మాట్లాడుతూ సింహళం, నేపాల్, కాంబోడియా, లావోస్, పశ్చిమ వియత్నాం, సర్వస్వతంత్ర మలయాలు కూడ సమితి సభ్యత్వం పొందగలవన్న ఆశాభావం ప్రకటించాడు.

గిడ్డంగులనిర్మాణం

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 11: గిడ్డంగి నిర్మాణ సంస్థల పరిమాణాలు, వాటికి కావలసిన స్థలాలు మొదలైనవాటి వివరాలు పంపించవలసిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల కన్నిటికీ తెలియజేసింది. గ్రామపరపతి సహకార సంస్థ రాష్ట్రాలలోను, కేంద్రంలోనే గిడ్డంగి నిర్మాణ సంస్థ లేర్పాటు చెయ్యవలసిందని సూచించింది. ఈ సూచన అమలులో పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల కీ విధంగా వ్రాసిందని తెలుస్తున్నది.

తమతమ ప్రాంతాలలో ఏయే పంటలకు గిడ్డంగు లేర్పరచాలో నిర్ణయించవలసిందని కూడా కేంద్రం రాష్ట్రాలను అర్థించింది. ఈ గిడ్డంగులకు సంబంధించిన అనేకమైన ఇతర వివరాలు కూడా కేంద్రం కోరినదని తెలుస్తున్నది.

రాష్ట్రాల దగ్గరనించి ఈ వివరాలన్నీ చేరిన తరవాత భారతప్రభుత్వం దేశపు కంతటికీ సరిపోయే గిడ్డంగి నిర్మాణ సంస్థల చట్టం త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టగలదు.

పంజాబ్ విద్యామంత్రి [illegible]

గాంధీగ్రామ్, ఆగస్టు 11: [illegible] తెచ్చిన లంచగొండితనపు [illegible] ఒక నెల రోజులలో [illegible] తెలియజెయ్యకపోతే [illegible] మానవుడుదా [illegible] విద్యాశాఖమంత్రి [illegible] సంఘాన్ని హెచ్చరించారని [illegible]



కర్నూలులో రోడ్ల అభివృద్ధి

40 వేలు మంజూరు

కర్నూలు, ఆగస్టు 12: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ రాక సందర్భంలో, పట్నంలోని రోడ్లు బాగు చేయడానికి ప్రభుత్వం రు. 40 వేలు మంజూరుచేసినట్లు తెలిసింది. ఇందులో దాదాపు రు 20 వేలు ఖర్చు అవుతుందని అనుకొంటున్నారు.

నంద్యాలరోడ్డు అభివృద్ధి

కర్నూలు నంద్యాలరోడ్డుతో మిగతా భాగాన్ని తారురోడ్డుగా చేయడానికి, జనవరివాటికల్లా రు. 2 లక్షలు ఖర్చు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ రోడ్డులో 31 మైళ్లవరకు యిదివరకే తారువేశారు. పోగా యింకా 14 మైళ్లు చేయవలసి ఉన్నది.

చిత్రప్రదర్శనం

మదరాసు, ఆగస్టు 12: శ్రీ యల్. మునుస్వామిగారి చిత్రరచనల ప్రదర్శనకు ఈపు 18 వ తేదీ సా. 1-15 గం. మ్యూజియం కాంటినరీ ప్రదర్శనశాలలో హెర్బర్టు తియోడార్ షుతిలాగారు ప్రారంభోత్సవం జరుపుతారు. యీ ప్రదర్శనము ఆగస్టు 17 వరకు సాగుతుంది.

కొత్తపేట, అమలాపురం తాలూకాల వర్తకుల ఇబ్బందులు

రైల్వే అధికారులకు విజ్ఞప్తి

అమలాపురం, ఆగస్టు 10: అమలాపురం, గన్నవరం, రాజోలు అవుట్ ఏజెన్సీ కార్యాలయాలను ఇంతవరకూ రైల్వేఅధికారులు తిరిగి తెరవనందువల్ల కలుగుతున్న ఇబ్బందులను వివరిస్తూ ఈ నెల 2 వ తేదీన జరిగిన ఆవసర సమావేశంలో కొత్తపేట, అమలాపురం తాలూకాల వర్తక సంఘాలు తీర్మానించినవి. సమావేశానికి కె. రామమూర్తిగారు అధ్యక్షత వహించారు. ఈమూడు అవుట్ ఏజెన్సీలనూ 1-6-55 న మూసివేశారు. ఇంతవరకూ వాటిని తిరిగి తెరవనందువల్ల అటు కొనుగోలు దారులకూ, ఇటు వర్తకులకూ కూడా చాలా ఇబ్బందిగా ఉన్నది. ఈ 3 అవుట్ ఏజెన్సీలకూ వచ్చే బంగీలు మొదలైన వాటిని బట్వాడా చేయించడానికి రైలు సౌకర్యాలను ఏర్పాటు చేయకపోగా రాజమండ్రి స్టేషనునుంచి ఆయా సరుకులను అవుట్ ఏజెన్సీలకు తీసుకు వెళ్లడానికి అయ్యేఖర్చులూ, రాజమండ్రి స్టేషనునుంచి సరుకులు పశ్చిమాలంలో బట్వాడా చేసుకొనవందుకయ్యే జరిమానా కూడా వసూలు చేస్తున్నారు.

ఈ మూడు అవుట్ ఏజెన్సీలను వంటనే తిరిగి ఏర్పాటు చేయించవలసిందిగా రైల్వే అధికారులను కోరి అధికారం సంఘాధ్యక్షునికి ఇస్తూ ఈ సమావేశంలో తీర్మానించారు. అవుట్ ఏజెన్సీ ఛార్జీలు తదితర ఖర్చులు వసూలుచేయవద్దని రాజమండ్రి రైల్వే అధికారులను అధ్యక్షుడు కోరాలి. ఇంతవరకూ ఈ ఖర్చులకింద రైలేఅధికారులు వసూలుచేసిన సొమ్ము వర్తకులకు తిరిగి ఇచ్చివెయ్యాలి. ఈ విషయాలన్నింటిని గురించి రైల్వే అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అధికారం అధ్యక్షునికి ఇచ్చారు. ఈ నెల 15 వ తేదీలోగా యీ అవుట్ ఏజెన్సీలను రైల్వేఅధికారులు ఏర్పాటు చేయకపోతే వారిమీద చట్టసమ్మతంగా కోర్టులో వ్యవహారం జరిపే అధికారం సంఘాధ్యక్షునికి ఇచ్చారు.



కిక్కిరిసి ఉన్న 2-వ వారం
మద్రాసు — అశోక్ లో
ప్రతిదినం 3 ఆటలు: మ॥ 9, సా॥ 6-15, రా॥ 9-30 లకు.
రు. 2-8-0, & రు. 1-14-0 లకు ఉదయం 9 నుండి 12 గంటలవరకూ, & ఆటలవేళలలో అడ్వాన్సు బుక్కింగు.
దివ్యగానం, నృత్యంతో నిండి అపూర్వ ఆనందాన్ని యిచ్చే ఎడతెరిపి లేని సాహసకృత్యాల ఉత్తమచిత్ర రాజం.
ఫిల్మ్‌స్థాన్ వారి
★ ము ఏం జీ ★
తారాగణం:
నళినీ జయవంత్ * దేవ్ ఆనంద్
నిరూపరాయ్ * ప్రాణ్
అమిత * ఎస్. ఎల్. పూరి.
సంగీతం: ఎస్. డి. బర్మన్;
దర్శకత్వం: సుభోధ్ కుమార్.
పాటలు: సహీర్ లూధియాన్వి & శైలేంద్ర.
ఫిల్మ్‌స్థాన్ వారి విడుదల

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras - 1. Editor S. Sambhu Prasad.